


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:21 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు బుధవారం16 సెప్టెంబర్ , 2026 పేజీలు:12 వెల:10రూ/-


# దేశానికి సేవ చేయాలి..

జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్

యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి

ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య

తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి



**దిల్లీ:**దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి: దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు"యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వివరాలు2లో..

## విదేశీ ఆదాయంలో భారత్ దూసుకెళ్తోంది..

పదేళ్లలో 2.5 రెట్లు పెరిగి

151 బిలియన్ డాలర్లకు చేరిన రెమిటెన్సులు

ప్రపంచంలోనే అత్యధిక రెమిటెన్సులు అందుకుంటున్న దేశంగా భారత్ రికార్డు

ఈ వృద్ధిలో ఆధార్, యూపీఐ వ్యవస్థలది కీలక పాత్ర అని ఐరాస నివేదిక ప్రశంస



**దిల్లీ:**విదేశాలలో స్థిరపడిన భారతీయులు తమ మాతృభూమికి పంపే డబ్బు (రెమిటెన్సులు) గత దశాబ్ద కాలంలో గణనీయంగా పెరిగింది. ఈ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది భారత్‌కు ఏకంగా 151 బిలియన్ డాలర్ల రెమిటెన్సులు (దాదాపు రూ.14.47 లక్షల కోట్లు) అందాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ (ఐఎఫ్ఏడీ) సోమవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించిం2016లో ఈ రెమిటెన్సులు 63 బిలియన్ డాలర్లుగా ఉండగా, పదేళ్ల వ్యవధిలో ఏకంగా రెండున్నర రెట్లు పెరగడం గమనార్హం. ఇది ప్రవాస భారతీయులు తమ కుటుంబాలకు వ్యక్తిగతంగా పంపే సొమ్ము మాత్రమేనని, ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) లేదా ఇతర సంస్థాగత బదిలీలు ఇందులో కలవవని నివేదిక స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా గతేడాది మొత్తం వివరాలు2లో..

## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే కుట్ర

యూపీఐ లావాదేవీలపై

ఛార్జీలు విధించే కుట్ర: రాహుల్‌గాంధీ

రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై

ఛార్జీకి అవకాశం ఉందని రాహుల్ ఆరోపణ



**దిల్లీ:** రూ.2000 వరకు ఉండే యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు/పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేయరాదని కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ స్పందించింది. యూపీఐ చెల్లింపులకు ఛార్జీలు.. ట్రంప్‌ను బుజ్జగించేందుకేనా..? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించడానికి కేంద్రం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేసిందంటూ విమర్శించారు."దేశంలో రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీల సంఖ్య 5 శాతం మాత్రమే అయినప్పటికీ.. అవి మొత్తం విలువ పరంగా సుమారు 65 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత్‌లోని జీరో ఎండీఆర్ పాలసీని అమెరికా పేమెంట్ కంపెనీలు ఎప్పటినుంచో వ్యతిరేకిస్తున్నాయి. ఆ కంపెనీల ఆకాంక్షలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం విధానంలో మార్పు చేసుకుంటోంది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం విష యంలో రాజీ పడిన ప్రధాని మోదీ.. మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోతున్నారు. ఆకాశాన్నంటుతున్న ద్రవ్యోల్బణం కారణంగా సామాన్యుడి జేబులు ఇప్పటికే ఖాళీ అయ్యాయి. టోకు ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరువలో ఉండగా.. 'డిజిటల్ చెల్లింపుల పన్ను' విధించడం ద్వారా ప్రజల మిగిలిన వివరాలు2లో..

## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

గుండెపోటుతో ఆళ్ల నాని మృతి

1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని

గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విశాఖలోని తన నివాసంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఆయన ఆకస్మిక మృతి వార్త ఏలూరు వివరాలు2లో..

## తిరుమలకు సీఎం చంద్రబాబు..

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ

ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు తిరుమలలో పర్యటన

రేపు ఎలక్ట్రిక్ బస్సులు, ఎస్వీ మ్యూజియం ప్రారంభోత్సవం

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించనున్న సీఎం



తిరుమల: శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం నేడు తిరుమలకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతి ఏటా జరుగుతున్న సంప్రదాయాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. దీంతో పాటు తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు.సీఎం పర్యటన వివరాల ప్రకారం..ఈరోజు సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి, సాయంత్రం 5:30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా తిరుమలకు పయనమవుతారు. సాయంత్రం 6:20 గంటలకు తిరుమలలోని శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుని, కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. రాత్రి 7:40 గంటలకు బేడి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఊరేగింపుగా వెళ్లి రాత్రి 7:55 గంటల నుంచి 9:15 గంటల మధ్య శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకుంటారు. దర్శనం పూర్తయ్యాక గాయత్రీ నిలయంలోనే సీఎం రాత్రి బస చేస్తారు.రేపు ఉదయం ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉదయం 8:40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన 'ఎక్స్ పీరియన్స్ సెంటర్'ను ప్రారంభిస్తారు. తిరుమల పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఉదయం 9:15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద టీటీడీ ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారు.ఆ తర్వాత 9:35 గంటలకు వివరాలు2లో..

## ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు



అమరావతి: ఏపీలో పురపాలక సంఘాలఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా వివరాలు2లో..

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు...



కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు

ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ

హైదరాబాద్: ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెటుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారుతాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వా ములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా వివరాలు2లో..

## యూపీఐపై ఎండీఆర్ ఛార్జీలు..

- డిజిటల్ చెల్లింపులకు కొత్త భారం
- రూ. 2,000 దాటిన మర్చంట్ పేమెంట్లపై 0.4 శాతం ఛార్జీ వినియోగదారులకుఎలాంటి అదనపు భారం ఉండదు
- పీ2పీ, రూ. 2000 లోపు వ్యాపార చెల్లింపులు ఎండీఆర్ పరిధిలోకి రావు
- ఈ ఛార్జీలను వ్యాపారులే భరించాల్సి ఉంటుంది
- వ్యక్తిగత యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితం
- రైల్వే, ఇంధనం వంటి కేటగిరీలకు ప్రత్యేక ఛార్జీలు స్పష్టం చేసిన ఎన్‌సీపీఐ



**దిల్లీ:**దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగంలో ఉన్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక ప్రకటన చేసింది. వ్యాపారులకు చేసే చెల్లింపులపై కొన్ని రుసుములను ప్రవేశపెట్టినప్పటికీ, ఆ భారం వినియోగదారులపై పడదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం కోట్లాది మంది యూపీఐ వినియోగదారులకుపెద్ద ఊరటనిస్తోంది.ఎన్‌పీసీఐ తాజా నిబంధనల ప్రకారం, వ్యాపార వివరాలు2లో..

## అమెరికాలో భారతీయ విద్యార్థులకు భారీ ఊరట

అమెరికా:అమెరికాలో చదువుతున్న విదేశీ విద్యార్థులకు భారీ ఊరట లభించింది. అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను నాలుగేళ్లకే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన అమలును ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా అడ్డుకుంది. దీంతో అమెరికాలో చదువుతున్న వేలాది మంది భారతీయ విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది.బోస్టన్ యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తి ఎఫ్. డెన్నిస్ సేలర్ దేశవ్యాప్తంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగేళ్ల పరిమితి అమల్లోకి వస్తే పీహెచ్‌డీ వంటి వివరాలు2లో..



## విదేశీ ఆదాయంలో భారత్ దూసుకెళ్తోంది..

మొదటి పేజీ తరువాయి

రెమిటెన్సులు 728.6 బిలి యన్ డాలర్లకు చేరాయిభారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ బలంగా ఉండటమే ఈ వృద్ధికి దోహదపడిందని ఐఎఫ్ఏడీ ప్రశంసించింది. ము ఖ్యంగా ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వంటి వ్యవస్థల ద్వారా లబ్ధిదారులకు సులభంగా, వేగంగా డబ్బు చేరు తోందని పేర్కొంది. బలమైన దేశీయ డిజిటల్ పునా దుల విలువకు ఇది నిదర్శనమని తెలిపిం"ఈ నిధులు కేవలం కుటుంబాల ప్రాథమిక అవసరాలు తీర్చడానికే కా కుండా, ఆర్థిక వృద్ధికి, సంక్షోభ సమయాల్లో నిలదొక్కు కోవడానికి కూడా సహాయపడతాయి" అని ఐఎఫ్ఏడీ ప్రెసిడెంట్ అల్వారో లారియో అన్నారు. సరైన ఆర్థిక సేవలు అందు బాటులో ఉన్నప్పుడే ఈ నిధుల ప్రయో జనాలు మరింత ఎక్కువగా ఉంటాయని ఆయన అభిప్రా యపడ్డారు.డబ్బు పంపడమే కాకుండా, ప్రవాస భారతీయులు తమ నైపు ణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార సంబంధాల ద్వారా కూడా దేశాభివృద్ధికి తోడ్పడు తున్నారని నివేదిక వివరిం చింది. భారత్‌కు వస్తున్న రెమిటెన్సులలో గల్ఫ్ దేశాల వాటానే అధికమని, ఇది ఒకేసారి అవకాశం, సవాలు కూడా అని హెచ్చరించింది. ఆయా దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు తగ్గితే దాని ప్రభా వం కార్మికులు, వారి కుటుంబాలపై పడుతుందని సూచించింది. అయినప్పటికీ, ఇటీవలి సంక్షోభాలను తట్టుకుని రెమిటెన్సుల ప్రవాహం స్థిరంగా కొనసాగుతోందని నివేదిక పేర్కొంది.

## దేశానికి సేవ చేయాలి..

మొదటి పేజీ తరువాయి

వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

### యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే కుట్ర

మొదటి పేజీ తరువాయి

పొదుపును కూడా ప్రభుత్వం నాశనం చేయాలని ప్రణాళిక వేసింది. పదేళ్ల క్రితం పెద్ద నోట్ల రద్దు దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ కొట్టింది.పెద్ద నోట్ల రద్దు వల్ల కలిగే వినాశకరమైన పరిణామాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు.. డిజిటల్ చెల్లింపులను, నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికే పెద్ద నోట్లు రద్దు చేశామని ప్రభుత్వం వాదించింది. రూ.5 వేల లావాదేవీలపై రూ. 25, రూ.10వేల లావాదేవీలపై రూ.50 వరకు పన్ను విధించే అవకాశం ఉందని నివేదికలు చెపుతున్నాయి.. ఇది నిజమేనా? ఎండీఆర్.. ద్వారా వ్యాపారులపై పడే అదనపు భారం చివరికి పెరిగిన ధరల రూపంలో సగటు వినియోగదారుడిపైనే పడుతుందని ప్రభుత్వం గ్రహించడం లేదా? ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించాల్సింది పోయి, మోదీ ప్రభుత్వం ప్రతిరోజూ వారి జేబులు ఖాళీ చేయడానికి కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తోంది" అని కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) నేతలు దుయ్యబట్టారు.

## తిరుమలకు సీఎం చంద్రబాబు..

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలను, పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఆళ్ల నాని వయసు 56 సంవత్సరాలు. 1969లో ఏలూరులోని శనివారపుపేటలో జన్మించారఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో ఇంటర్మీడియట్, ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీకామ్ పూర్తి చేశారుకాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆళ్ల నాని, 2004లో తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2009లో కూడా కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2013లో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి వైసీపీలో చేరారు. 2017లో వైసీపీ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2019లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం డిప్యూటీ సీఎంగా.. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. గత ఎన్నికల తర్వాత వైసీపీని వీడిన ఆయన 2025 ఏప్రిల్ లో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆళ్ల నాని మృతి పట్ల ఏపీకి చెందిన రాజకీయ నేతలు సంతాపం ప్రకటిస్తున్నారు. ఏలూరులో ఆయన భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

### అమెరికాలో భారతీయ
## విద్యార్థులకు భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి

కోర్సులు పూర్తి చేయడానికి అదనపు అనుమతులు అవసరమయ్యేవి. అయితే ఈ నిబంధనతో అమెరికా విశ్వవిద్యాలయాలు, ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణ అక్టోబర్ 2న జరగనుంది.

## ఐటీ భవనంలోకి అక్రమంగా చొరబాటు.. గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు

హైదరాబాద్: గచ్చిబౌలిలోని ప్రముఖ ఐటీ భవనం 'మంత్రి కాస్మోస్' (రాజ్జు) ప్రాంగణంలోకి కొందరు అపరిచిత వ్యక్తులు అక్రమంగా చొరబడి విధ్వంసానికి పాల్పడటంతో పాటు భద్రతా సిబ్బందిపై దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నానక్‌రామ్‌గూడ సర్వే నెంబర్ 130లో ఉన్న 'మంత్రి కాస్మోస్' భవనంలో గత 11 ఏళ్లుగా పలు అంతర్జాతీయ బహుళజాతి కంపెనీలు ఇక్కడ ఐటీ సేవలు అందిస్తున్నాయి. సుమారు 5,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈనెల 13న ఉదయం మురళీధర్ రెడ్డి, గడ్డం రవిల నేతృత్వంలో వచ్చిన ఒక గుంపు.. కె.చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామని భవనం నైరుతి మూల గేటు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించింది. కాంపౌండ్ గోడ లోపలి నిర్మాణాలను ధ్వంసం చేసి, ఒక వాహనంలో తెచ్చిన రేకులను (టిన్ షీట్లు) పాతి స్థలాన్ని ఆక్రమించేందుకు వారు యత్నించారు. అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బందిని తోసివేసి చంపేస్తామని బెదిరింపులకు దిగారు. సమాచారం అందుకున్న నిర్వహణ ఏజెన్సీ ప్రతినిధి రవీందర్ నాయక్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణదారులను నిలదీశారు. ఈ




వ్యవహారం మొత్తం సీసీటీవీ కెమెరాల్లో రికార్డవ్వగా.. సంబంధిత ఫుటేజీని పోలీసులకు అందించినట్లు తెలిపారు. ఘటనపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆఫీసుల్లోని స్క్రాప్ విక్రయంతో రూ.5,100 కోట్ల ఆదాయం: కేంద్రం



: ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పాత సామగ్రి, వ్యర్థాల విక్రయం ద్వారా గత ఐదేళ్లలో రూ.5,100 కోట్లకుపైగా ఆదాయం సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ఆఫీసుల్లో పేరుకుపోయిన దస్త్రాలు, ఇతర పాత సామగ్రిని తొలగించేందుకు ఏటా ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది2021 నుంచి ఇప్పటివరకు ఐదు ప్రత్యేక క్యాంపెయిన్‌లు, నెలవారీ సంస్కరణల ద్వారా 24.20 లక్షలకు పైగా ఆఫీసులను కవర్ చేసి, 1.80 కోట్లకుపైగా ఫైళ్లను తొలగించినట్లు సిబ్బంది వ్యవహారాలశాఖ తెలిపింది. స్క్రాప్ విక్రయం ద్వారా రూ.5,102.91 కోట్ల ఆదాయం లభించింది. ఒక్క 'క్యాంపెయిన్-5'లోనే 11.6 లక్షల ఆఫీసుల్లో.. 29.52 లక్షల దస్త్రాలను తొలగించారు. దీంతో 233.75 లక్షల చదరపు అడుగుల స్థలం ఖాళీ అయ్యింది. వ్యర్థాలు, పాత వస్తువుల విక్రయం ద్వారా సుమారు రూ.833.92 కోట్ల ఆదాయం సమకూరిందితాలిబన్ల అదుపులో కేరళం వ్లాగర్.. ఆపై విడుదలఈ ఏడాది అక్టోబర్ 2 నుంచి 31 వరకు 'క్యాంపెయిన్- 6' నిర్వహించనున్నారు. అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు, వాటి ఆఫీసులతోపాటు విదేశాల్లోని భారతీయ దౌత్య కార్యాలయాల్లోనూ దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమ పురోగతిని సమీక్షించేందుకు సిబ్బంది వ్యవహారాలశాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం ఓ ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

## ఏపీలో పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు.

మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత

మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబరు 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే, రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 3నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున.. ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబరు 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ.. సెప్టెంబరు 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధం అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రభుత్వానికి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# యూపీఐపై ఎండీఆర్ ఛార్జీలు..

మొదటి పేజీ తరువాయి

చెల్లింపులలో (మర్చంట్ పేమెంట్స్) రూ. 2,000 దాటిన లావాదేవీలపై 0.4 శాతం రుసుము వర్తిస్తుంది. అయితే, ఈ ఛార్జీని కస్టమర్ల నుంచి వసూలు చేయకుండా వ్యాపారులే భరించాల్సి ఉంటుంది. గరిష్ఠంగా ఈ రుసుము రూ. 300 మించకుండా పరిమితి విధించారు. దీనివల్ల సాధారణ వినియోగదారులు తమ జేబు నుంచి ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం పీ2ఎం (పర్సన్ టు మర్చంట్) లావాదేవీల్లో 95 శాతానికి పైగా రూ. 2,000 లోపే ఉండటం వల్ల చిన్న వ్యాపారులపై కూడా ఎటువంటి ప్రభావం ఉండదని ఎన్‌పీసీఐ పేర్కొంది. క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, వ్యాలెట్లతో పోలిస్తే సవరించిన ఈ యూపీఐ ఎండీఆర్ రుసుములు చాలా తక్కువని వెల్లడించింది.అదే సమయంలో రైల్వే, టెలికాం సేవలు, ఇన్సూరెన్స్, ఇంధనం వంటి కొన్ని ప్రత్యేక విభాగాల్లో రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులపై ఫ్లాట్‌గా రూ. 5 రుసుము వర్తిస్తుందని ఎన్‌పీసీఐ పేర్కొంది. ఈ ఛార్జీలను సైతం సంబంధిత వ్యాపారులు, సేవా సంస్థలే చెల్లించాల్సి ఉంటుందిమరోవైపు, ఇద్దరు వ్యక్తుల మధ్య (పీ2పీ) లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని, అవి ఎంత మొత్తమైనా యథావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనలు కేవలం మర్చంట్ పేమెంట్లకే పరిమితం కావడంతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదు.

# ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ం.ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

## తిరుమలకు సీఎం చంద్రబాబు..

మొదటి పేజీ తరువాయి

ఆధునికీకరించిన ఎస్వీ మ్యూజియాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాల అనంతరం సీఎం చంద్రబాబు టీటీడీ అధికారులతో సమావేశమై, తిరుమలలో భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతారు. పర్యటన ముగించుకుని రేపు మధ్యాహ్నం 2 గంటలకు అమరావతికి తిరుగు పయనమవుతారు.

### తెలుగు రాష్ట్రాలకు 5 లక్షల
## ఇళ్ల కేటాయింపు: కేంద్ర మంత్రి పెమ్మసాని



అమరావతి: తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లు కేటాయించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినట్లు వెల్లడించారు. 2024లో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేసిన కేటాయింపుల కంటే ఏపీకి అదనంగా 2.25 లక్షలు, తెలంగాణకు 1.25 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కేటాయించడం ఇదే తొలిసారని పేర్కొన్నారు."2019-24 మధ్య కాలంలో ఏపీకి 1.78 లక్షల ఇళ్లు కేటాయించగా.. దానిలో కేవలం 42వేల ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. 2019-24 మధ్య గ్రామీణ ఆవాస యోజన పథకంలో తెలంగాణ చేరలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి రెండుమూడు సార్లు ఇళ్ల కేటాయింపు కోసం విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువగానే ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం తరపున రూ.1.20 లక్షల ప్రాథమిక ఆర్థిక సాయం అందిస్తాం. అదనపు సాయంతో దాదాపు రూ.1.80 లక్షల వరకు లబ్ధి చేకూరుతుంది. స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్డికి రూ.12 వేల సహాయం అందిస్తాం. ఆవాస్ ప్లస్ యాప్‌తో పారదర్శకంగా ఎంపిక జరుగుతుంది.జియో ట్యాగింగ్‌తో లబ్ధిదారుల నమోదుకు కేంద్రం సెల్ఫ్ సర్వే సదుపాయం కల్పించింది. ఆదాయ అర్హత పరిమితి రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మోటార్ బైక్, ఫ్రిజ్ ఉన్నా అర్హత కోల్పోకుండా సవరణలు చేసింది. కొత్త, పాత ఇళ్లన్నీ 2-3 ఏళ్లలో నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్ల కేటాయింపు జరుగుతుంది" అని మంత్రి పెమ్మసాని వెల్లడించారు.

### ఒక్క రోజు ముందే ఇబ్రహీంపట్నం
## పీఎస్‌కు యూట్యూబర్ నందన

ఇబ్రహీంపట్నం: యూట్యూబర్ నందన మంగళవారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ వచ్చారు.షెడ్యూల్ ప్రకారం ఈనెల 16లోగా స్టేషన్‌లో హాజరుకావాల్సి ఉంది. దీంతో ఒకరోజు ముందే ఆమె పోలీసుల ఎదుట హాజరయ్యారుఇటీవల శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట యిన నందనను పోలీసులు ఇబ్రహీంపట్నం పీఎస్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడ్డారంటూ నందన, ఆమె భర్తపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో పలువురు బాధితులు ఫిర్యాదు చేయడంతో ఇబ్రహీంపట్నం పీఎస్‌లో గతంలో కేసు నమోదైంది. ఈ విషయం వెలుగులోకి రాగానే నందన దంపతులు అజ్ఞాతంలోకి వెళ్లడంతో ఏపీ పోలీసులు లుక్ అవుట్ సర్క్యులర్(ఎల్‌వోసీ) జారీ చేశారు. ఈ క్రమంలో బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ విమానంలో స్వదేశానికి ఒంటరిగా బయలుదేరిన నందన సోమవారం శంషాబాద్‌లో దిగారు. ఆమె పాస్‌పోర్ట్, వీసా పత్రాలు తనిఖీ చేసిన ఇమిగ్రేషన్ అధికారులు ఎల్‌వోసీ ఆధారంగా అదుపులోకి తీసుకొని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఆ తర్వాత ఇబ్రహీంపట్నం పీఎస్‌కు తీసుకొచ్చిన పోలీసులు విచారించి నోటీసులు ఇచ్చి పంపించారు. విచారణలో భాగంగా ఆమె ఇవాళ స్టేషన్‌లో హాజరయ్యారు.

## మారు వేషంలో.. సామాన్యుడిలా పోలవరం ఎమ్మెల్యే

బుట్టాయగూడెం: టీషర్ట్, గళ్ల లుంగీ, ముఖానికి మాస్క్ ధరించి సామాన్యుడిలా మారువేషంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏలూరు జిల్లా (జుశ్రీబతీబ చీవఙం) బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి అందిస్తున్న సేవలు పరిశీలించారు. సిబ్బంది తీరును గమనించి మండిపడ్డారు.ఉదయం 11.30 గంటల నుంచి సుమారు గంట పాటు తహసీల్దార్ కార్యాలయంలోనే ఉన్నారు. ఎమ్మెల్యేను ఎవరూ గుర్తు పట్టలేనంతగా మారు వేషంలో వచ్చారు. బుట్టాయగూడేనికి చెందిన మాధవరావు అనే విశ్రాంత ఉపాధ్యాయుడు స్థల వివాదం పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. చిత్తశుద్ధితో సేవలు అందించాలని ఆదేశించారు.

## యూపీఐ, రూపే పేమెంట్లపై అర్ధరాత్రి గెజిట్ విడుదల చేసిన కేంద్రం

**న్యూ ఢిల్లీ, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
దేశంలో డిజిటల్ చెల్లింపులపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. రూ. 2,000 వరకు జరిపే యూపీఐ, రూపే డెబిట్ కార్డ్ లావాదేవీలపై తన వైఖరిని తేటతెల్లం చేసింది రూ. 2,000, అంతకు మించిన మొత్తంపై అదనపు ఛార్జీలను విధించే విషయంపై తీసుకున్న నిర్ణయం కావడం వల్ల దీనికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ మేరకు అర్ధరాత్రి కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ గెజిట్ విడుదల చేసింది. బ్యాంకులు లేదా పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే వంటి.. పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు రూ. 2,000 రూపాయలు, అంతకుమించిన మొత్తంతో జరిపే లావాదేవీలపై ఎలాంటి అదనపు చార్జీలు విధించకూడదని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్ కింద లభించిన అధికారాలను ఉపయోగించి ఈ ఉత్తర్వులు జారీ చేసింది. డిజిటల్ పేమెంట్ ద్వారా రోజువారీ కొనుగోళ్లు నిర్వహించే సామాన్య ప్రజలు, చిన్న తరహా వ్యాపారులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగినట్టయింది. ప్రస్తుతం యూపీఐ, రూపే ద్వారా జరిగే ఈ డిజిటల్ లావాదేవీల నిర్వహణ




వ్యయాన్ని బ్యాంకులు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్, పేమెంట్ కంపెనీలే భరిస్తూ వస్తోన్నాయి. ఇకపై వీటిని యూజర్లకు బదలాయిస్తారంటూ కొన్ని రోజులుగా వార్తలు వెలుడుతున్న విషయం తెలిసిందే. కేంద్రం సైతం వీటిపై లీకులు ఇచ్చింది ఇదివరకు. దీంతో డిజిటల్ పేమెంట్ చెల్లింపుదారుల్లో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. తాజా గెజిట్ విడుదలతో.. వాటన్నింటికీ తెరదించింది కేంద్రం.

## ఈనెల 17 న ఉపరాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఉపరాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, ఈనెల 17 న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలోముఖ్య అతిధిగా పాల్గొనడానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ వస్తున్నారని తెలిపారు. 17 న ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ కు చేరుకొని ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖలు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నాయని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ , డీజీపీ సీవీ ఆనంద్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, హైదరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమీషనర్లు సజ్జనార్, సుమతి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామ కేఫ్‌లో వినాయకుడికి రోహిత్ ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
చిక్కడపల్లిలోని మామ కేఫ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి రోహిత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి ప్రత్యేక హారతి సమర్పించారు.ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆనందం, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమం భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగింది.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ ఎంపికలకు అన్నేషా పోరే





**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
జీహెచ్ఎస్ కలాసిగూడలో 10వ తరగతి చదువుతున్న అన్నేషా పోరే కృషి, పట్టుదలతో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఎంపికలకు చేరుకుంది. ప్రారంభంలో రైడింగ్ సమయంలో భయపడే అన్నేషా, నెల రోజుల ప్రత్యేక శిక్షణతో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంది. పీటీ ఉపాధ్యాయుడు రమేష్, ఈ-విద్య స్పోర్ట్స్ కోఆర్డినేటర్లు సానియా, మానవ్ దాస్ అందించిన శిక్షణ, ప్రోత్సాహంతో ఆమె తన ప్రతిభను మెరుగుపరుచుకుంది. తల్లిదండ్రులు దీపంకర్ పోరే, అనిమా పోరే కూడా ఆమెను నిరంతరం ప్రోత్సహిస్తున్నారు.

## ఆకాష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





**ముషీరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15 :**
వినాయక చవితి సందర్భంగా ఆకాష్ యాదవ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని బాపూజీ నగర్ అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశుని ఆశీస్సులు ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆకాష్ యాదవ్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తుందని, ప్రజలందరి సహకారంతో భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రమణ, మోహన్ రెడ్డి, వెంకట్ రాపోలు, సతీష్ యాదవ్, స్థానికులు చెముడాల నరసింహ, అనిత, నూనె లత, సాయితేజ యాదవ్, సాయిప్రణీత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూదోపిడీపై సీఎం రేవంత్ రెడ్డి బిగ్ ప్లాన్ భారాస కు బిగ్ షాక్!
## నేడు ఏంహెచ్ఆర్డీ లో 22 ఏపై మంత్రులతో కీలక సమావేశం

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
గత భారాస ప్రభుత్వం ధరణి పేరుతో చేసిన భూ దోపిడీ ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ధరణి భూ దోపిడీ అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామంటూ సీఎం రేవంత్ ముందుగానే ప్రకటించారు. దమ్మంటే అసెంబ్లీకి రావాలని, చర్చలో పాల్గొనాలని కూడా ప్రధాన ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సవాలు విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే శనివారం 22 ఏ అంశంపై స్వల్పకాలిక చర్చ నిర్వహించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలు ఉదాహరణలతో భారాస హయాంలో జరిగిన ధరణి ల్యాండ్ స్కామ్ పై వివరణ ఇచ్చారు. సహచర మంత్రులు సహా అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఈ వివరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఈ చర్చలో పాల్గొని ప్రభుత్వ వివరణ పట్ల పరోక్షంగా సమ్మతి తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి నేడు (మంగళవారం) ఏంహెచ్ఆర్డీ లో కీలక



సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి పొంగులేటి వెల్లడించిన భూ దోపిడీపై సమగ్రమైన దర్యాప్తు నిర్వహించేలా సంచలన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్వాసనీయ వర్గాల సమాచారం.

**భారాస కు ఊహించని షాక్!**
నిషేధిత భూముల జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై గత కొన్ని వారాలుగా భారాస దుమ్మెత్తి పోస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి ప్రభుత్వం ఊహించని షాక్ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించింది.
ధరణి అమల్లో ఉన్న కాలం సహా భారాస హయాంలో జరిగిన మొత్తం భూ లావాదేవీలపై సమగ్ర దర్యాప్తు
జరిపించేలా మంత్రులతో జరిగే సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకునే అవకాశముంది.
22-ఏ వ్యవహారంపై మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి క్షుణ్ణంగా చర్చించనున్నారు. శాసనసభ తిరిగి బుధవారం సమావేశం కానున్నందున 22- ఏ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించి భారాస కు చేసిన అక్రమాలు బహిర్గతం చేసే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నేడే మంత్రులతో జరిగే సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని బుధవారం అసెంబ్లీ వేదికగానే సీఎం ప్రకటించే అవకాశముంది.. దర్యాప్తు విషయమై ముఖ్యమంత్రి ప్రకటన చేసిన తర్వాత భారాస లీడర్లలో ఎవరి మెడకు ఏం చుట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారి తెలంగాణ భవన్ 22-ఏ బాధితుల కోసం ప్రత్యేకంగా హెల్ప్ లైన్, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసిన నేపథ్యంలోఆ పార్టీని కోలుకోలేని దెబ్బతీసేలా సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ స్ట్రాటెజీ రూపొందించబోతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన తిరుగిరులు
## నేడు ధ్వజారోహణంతో వాహనసేవలు ప్రారంభం

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
కలియుగ వైకుంఠనాథుడు శ్రీవేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు తిరుగిరులు ముస్తాబయ్యాయి. సెప్టెంబరు15వధ్వజారోహణంతో వాహనసేవలు ప్రారంభం అవుతాయి. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు సాగే వాహన సేవలను తిలకించే భక్తులకు విశేష సేవలు అందించేలా టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. భారీ భారీ బందోబస్తు మధ్య బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. కోరిన కోరికలు తీర్చే కోనేటి రాయుడినిబ్రహ్మోత్సవాలనుఅంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు తుదిదశకు చేరాయి. అధికమాసం కారణంగా శ్రీవారికి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను టీటీడీ నిర్వహించబోతోంది. సెప్టెంబరు 15వ తేదీ సాయంత్రం మీనా లగ్నంలో 6గంటల 35నిమిషాలకుసకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఎగరవేయనున్నారు. ధ్వజారోహణం కార్యక్రమం అనంతరం రాత్రి 9గంటలకు పెద్దశేష వాహనంతో పూర్తిస్థాయిలో వాహనసేవలు ప్రారంభం కానున్నాయి.

**అందంగా ముస్తాబైన మాడ వీధులు**
బ్రహ్మోత్సవాల కోసం టీటీడీ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. శ్రీవారి ఆలయ గోపురం, కనుమ రహదారులు, పుష్కరిణికి మరమ్మతులు పూర్తి చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతుడైన మలయప్ప వివిధ వాహనాలపై విహరించే మాడ వీధులను అందంగా ముస్తాబు చేశారు. ఆలయ గోపురంపై విద్యుత్ దీలంకరణలు, తిరుమల పరిసరాల ప్రాంతాల్లో దీపాలంకర చేశారు.



వాహన సేవలను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఇబ్బందులూ లేకుండా గ్యాలరీలతో పాటు హారతుల క్యూ పాయింట్లను ఏర్పాట్లు చేశారు. గతేడాది లాగే పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆలయ మాడ వీధుల్లో ప్రతి గ్యాలరీలో మరుగుదొడ్లను,ఆలయం చుట్టూ ప్రక్కల జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ, విజిలెన్స్ శాఖ నుంచి 6300 మంది సేవలదించనున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విధులకు వచ్చే పోలీసుశాఖ, శ్రీవారి సేవకులతో టీటీడీ ఉద్యోగులు, విజిలెన్స్ సిబ్బంది పరస్పరం సమన్వయం చేసుకొని పనిచేయాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సూచించారు. తిరుమలలో భక్తుల కోసం టీటీడీ ఉద్యానవనశాఖ ఫలపుష్ప ప్రదర్శనశాల ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రదర్శన శాలలో మూడు యుగాలకు సంబంధించిన దేవత మూర్తుల ప్రతిఘట్టాలు ఏర్పాటు చేస్తున్నారు. టన్నుల కొద్ది పుష్పాలతో దేవతామూర్తుల అలంకరణలు, పలు రకాల సంప్రదాయ వృక్షాలు, తిరుమల చరిత్రకు సంబంధించిన చిత్రాల ప్రదర్శనలతో భక్తులకు



కనువిందు చేసేలా ఏర్పాటు చేస్తున్నారు.

**ఘనంగా చాప, తాడు ఊరేగింపు**
మరోవైపు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణానికి ఉపయోగించే చాప, తాడు ఊరేగింపు ఘనంగా జరిగింది. పవిత్ర విష్ణు దర్భతో తయారు చేసిన చాప, తాడును ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలకు టీటీడీకి అటవీశాఖ ఇవ్వడం ఆనవాయితీ. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో ఈ విష్ణు దర్భను సేకరిస్తారు. ఇందుకోసం అటవీశాఖ సిబ్బంది ఎన్నోరోజులు శ్రమిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో చాప, తాడుకు అటవీ శాఖ అధికారులు ప్రత్యేక పూజలు చేసి ఆలయానికి తీసుకువచ్చారు. టీటీడీ అధికారులకు వీటిని రంగనాయకుల మండపంలోని శేషవాహనంపై ఉంచారు. సెప్టెంబరు 15వ జరిగే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు. బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజస్తంభం పైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు.

## ఉస్మానియా ఆసుపత్రి పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం అందించాలి
## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని,మావారసత్వసంపదనుపునరుద్ధరించడం లో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
అగా ఖాన్‌ఫౌండేషన్‌సహకారంతోఇటీవలేశాసన మండలిభవనానిపునరుద్ధరించుకున్నామన్నారు.
తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-వీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించిందని మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం వివరించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం అందించాలని సీఎం కోరారు. ఉస్మానియా



ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు.

**మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం**
గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్- వీ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు.
100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారని, 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని,నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని సీఎం పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మాణం జరుగుతుందని,
సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని సీఎం తెలిపారు.
ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు
## నేడు తిరుమలకు ముఖ్యమంత్రి... స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

**రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

**అమరావతి, త్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 15:**
తిరుమలశ్రీవేంకటేశ్వరస్వామిసాలకట్ల బ్రహ్మోత్సవాలసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం తిరుమలకు వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు తిరుమలలో ముఖ్యమంత్రిపర్యటించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి... సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని



హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి సాయంత్రం 6.20 గంటలకు గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకుబేడిఆంజనేయస్వామినిదర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.
తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంబుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభించి అధికారులతో సమావేశమవుతారని పేర్కొన్నారు.

## 'రా కింగ్' మంచు మనోజ్ "డేవిడ్ రెడ్డి" సినిమా నుంచి నటి రమ్యకృష్ణ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్

**"డేవిడ్ రెడ్డి" చిత్రంలో కమల రెడ్డి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్న రమ్యకృష్ణ**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

'రా కింగ్' మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్ పై వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్ తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో మారియా ర్యబోషప్క హీరోయిన్ గా నటిస్తోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమాలో నటి రమ్యకృష్ణ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు.

ఈ రోజు నటి రమ్యకృష్ణ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ "డేవిడ్ రెడ్డి" సినిమా నుంచి ఆమె బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో రమ్యకృష్ణ కమల రెడ్డి పాత్రలో ప్రేక్షకుల్ని అలరించనున్నారు. ఈ పోస్టర్ లో ఆమె ఖడ్గంతో శత్రువులను తుదముట్టించి తన ఆసనంపై కూర్చుని ఫెరోషియస్ లుక్ లో ఆకట్టుకుంటున్నారు. రమ్యకృష్ణ కెరీర్ లో కమల రెడ్డి పాత్ర ఒక ఐకానిక్ క్యారెక్టర్ గా గుర్తుండిపోనుంది.

నటీనటులు – 'రా కింగ్' మంచు మనోజ్, మరియా ర్యబోషప్క, రమ్యకృష్ణ, ఆర్. పార్తీబన్, కాంచన, తదితరులు

టెక్నికల్ టీమ్ఆర్ట్ – రవి జక్కులకాస్ట్యూమ్స్ – హైందవి సుధయాక్షన్ – సుప్రీమ్ సుందర్

ఎడిటింగ్ – ఉజ్వల్ కులకర్ణిడీవోపీ – ఆచార్య వేణుమ్యూజిక్ – రవి బస్రూర్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – కొట్టు రవికుమార్ప్రొడ్యూసర్స్ – భరత్ మోటుకూరి, నల్లగంగుల వెంకట్ రెడ్డి

స్క్రిప్ట్, డైరెక్టర్ – హనుమరెడ్డి యక్కంటిపీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా)

## సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్ కానున్న చిత్రం 'ప్రేమనే ఊరిలో'



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

మహారత్న ప్రొడక్షన్స్, ఎస్కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివ, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఈ మూవీ టీజర్ను రిలీజ్ చేయగా అందరిలోనూ ఇంట్రెస్ట్ను క్రియేట్ చేసింది. అలాగే తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ పొందాయి. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్ లో విడుదలకు సిద్ధమైంది.

\KGF, కాంతారా వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాశారు. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు. సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కథ, ప్రేమ, భావోద్వేగాలు, బలమైన పాత్రలు, అందమైన పల్లె నేపథ్యంతో పాటు సురేష్ కొండేటి కంటెంట్ సెలక్షన్కు ఉన్న ప్రత్యేక గుర్తింపు తో 'ప్రేమనే ఊరిలో' మరో మంచి చిత్రంగా నిలుస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. ఈ సెప్టెంబర్ 25న థియేట్రికల్ రిలీజ్ కు ఈ సినిమా సిద్ధమైంది.

## అమెజాన్ ప్రైమ్‌లో బ్లాక్‌బస్టర్ మూవీ 'హుషార్ పిట్టలు' స్ట్రీమింగ్!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఇటీవల థియేటర్లో విడుదలైన చిన్నచిత్రం 'హుషార్ పిట్టలు'. ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మారథం పట్టి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందించారు. యూత్‌ఫుల్ అంశాలతో పాటు ఎమోషనల్ అంశాలతో ఇటు యూత్‌ను, అటు ఫ్యామిలీస్‌ను ఆకట్టుకున్న ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్‌లో మిస్ అయిన ఆడియన్స్ ఇప్పుడు ఈ సినిమాను ఓటీటీలో చూడటానికి ఆసక్తి చూపుతున్నారు.

అన్ను, వాసవి గణేషన్ జంటగా రూపొందిన ఈ యూత్‌ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించాడు. ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. సురేష్ ఏషియన్ ఫిలిమ్ సంస్థలు ఈ చిత్రాన్ని థియేటికల్ విడుదల చేశారు. థియేటర్‌లో బ్లాక్‌బస్టర్ విజయం అందించిన ప్రేక్షకులు ఓటీటీలో కూడా మా సినిమాను ఆదరిస్తారని నమ్ముతున్నానని నిర్మాత ఆశాభావం వ్యక్తం చేశారు.



## క్రేజీ ప్రాజెక్ట్ 'లీసా' (LEESA)లోకి 'మెలోడీ బ్రహ్మ' మణిశర్మ ఎంట్రీ!




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:


ఇండియన్ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ విట్నెస్ చేయని విధంగా, సరికొత్త రెండు విభిన్న జోనర్ల కలయికతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న వినూత్న చిత్రం 'లీసా'. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు ఇప్పుడు మరో భారీ బలం తోడైంది. టాలెంటెడ్ నటి అనన్య నాగళ్ళ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్ర స్క్రిప్ట్, కాన్సెప్ట్ విన్న వెంటనే 'మెలోడీ బ్రహ్మ' మణిశర్మ గారు పూర్తి ఇంప్రెస్ అయ్యారు. కథలోని సరికొత్త వినూత్నతను మెచ్చి, స్వయంగా పాటలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటూ ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా వ్యవహరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మణిశర్మ గారి అద్భుతమైన స్వరాలు, నేపథ్య సంగీతం 'లీసా' చిత్రాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది.

ఈ వినూత్న చిత్రానికి జవహర్ పవార్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ సక్సెస్ఫుల్ సినిమాటోగ్రాఫర్ సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ అందిస్తూనే కో–ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

ఓం సాయిరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై వెంకట్ దుగ్గిరెడ్డి మరియు ఐరాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఐల రామకృష్ణ ఇద్దరూ కలిసి అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని విశేషాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి









## యాదగిరిగుట్టలో గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు15(ట్రైనెట్):

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రంగా భావించే స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ పరిసరాల్లో నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి బీర్ల అనితతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి కొండ చుట్టూ నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు యాదాద్రి క్షేత్రానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. గిరిప్రదక్షిణకు ముందు వైకుంఠ ద్వారం వద్ద ఉన్న పాదాలకు బీర్ల ఐలయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థిస్తూ ఆలయ క్షేత్రం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానికులు, వేలాది మంది భక్తులతో కలిసి కొండ చుట్టూ సామూహిక గిరిప్రదక్షిణ చేపట్టారు. గిరిప్రదక్షిణలో భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గిరిప్రదక్షిణ అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు సతీమణి బీర్ల అనితతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు బీర్ల ఐలయ్య దంపతులకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







## 'విమర్శ' డీఆర్‌డీఓ–పరిశ్రమల సమన్వయ సమావేశం: ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌ల సాధికారతకు కీలక విధానాలను ఆవిష్కరించిన రక్షణ మంత్రి

### లైసెన్సీ పరిశ్రమలతో సాఫ్ట్‌వేర్ సోర్స్ కోడ్‌లను పంచుకునేందుకు ప్రత్యేక విధాన చట్రం ప్రారంభం

**13 తయారీ భాగస్వాములకు 9 సాంకేతిక పరిజ్ఞాన బదిలీ లైసెన్సింగ్ ఒప్పందాలు అందజేత; పరిశ్రమల భాగస్వామ్య విస్తరణకు అవగాహన ఒప్పందాల మార్పిడి**

**భారత్‌ను ప్రపంచ స్థాయి రక్షణ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు డీఆర్‌డీఓ-పరిశ్రమల సహకారాన్ని విస్తరించాలి; ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను రక్షణ సరఫరా వ్యవస్థలో అంతర్భాగాలుగా మార్చాలి: రాజ్‌నాథ్ సింగ్**

**"వికసిత భారత్ లక్ష్యం ఆర్థికంగా బలమైన, సాంకేతికంగా స్వావలంబన కలిగిన, సామాజికంగా సమగ్ర, పర్యావరణపరంగా సుస్థిర, వ్యూహాత్మకంగా సురక్షిత దేశాన్ని నిర్మించడం"**








న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 15, 2026:

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'విమర్శ' డీఆర్‌డీఓ–పరిశ్రమల సమన్వయ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పలు కీలక విధాన కార్యక్రమాలను ఆవిష్కరించారు. ఎంఎస్ఎంఈలు, డీప్‌టెక్ స్టార్టప్‌లు రక్షణ రంగంలోకి ప్రవేశించడంలో ఎదుర్కొనే సాంకేతిక, ఆర్థిక అడ్డంకులను తగ్గించే సమగ్ర విధాన చట్రం ఇందులో భాగంగా ఉంది. ప్రత్యక్ష నిధుల సహాయం, ఇంక్యుబేషన్ మద్దతు, డీఆర్‌డీఓ పరీక్షా సదుపాయాలను ప్రత్యేకంగా వినియోగించుకునే అవకాశం ఇందులో కల్పించారు.

అలాగే, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ సోర్స్ కోడ్‌లను లైసెన్సీ పరిశ్రమలతో సురక్షితంగా పంచుకునేందుకు ఒక ప్రామాణిక విధాన చట్రాన్ని ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ ఆధారిత రక్షణ సామర్థ్యాలను వేగవంతం చేయడంతో పాటు పాతబడుతున్న సాంకేతిక వ్యవస్థల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం దీని లక్ష్యం.

అత్యాధునిక రక్షణ వ్యవస్థలను వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసేందుకు వీలుగా తొమ్మిది సాంకేతిక పరిజ్ఞాన బదిలీ లైసెన్సింగ్ ఒప్పందాలను (ఋఖీ) 13 తయారీ భాగస్వాములకు రక్షణ మంత్రి సమక్షంలో అందజేశారు.

**పరిశ్రమలకు అందజేసిన ఋఖీ జాబితా**

పరిశ్రమలతో సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు క్షేత్రస్థాయి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫాక్చరర్స్ (ూ×ణవీ), లఘు ఉద్యోగ్ భారతి (LUB) సంస్థలతో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను అధికారికంగా మార్పిడి చేసుకున్నారు.

దేశీయ రక్షణ తయారీ సంస్థల ఉత్పాదక పరిపక్వతను అంచనా వేసేందుకు 'సిస్టమ్ ఫర్ అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్' (ూూవీూ=) వెర్షన్ 2.0 అమలుకు డీఆర్‌డీఓ, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, డీఆర్‌డీఓ–పరిశ్రమల సహకారం ఇకపై కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా పరిశోధన, రూపకల్పన, పరీక్షలు, ధృవీకరణ, తయారీ సహా మొత్తం విలువ గొలుసుకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా భారత్‌ను ప్రపంచ స్థాయి రక్షణ తయారీ కేంద్రంగా మార్చవచ్చని పేర్కొన్నారు.

"డీఆర్‌డీఓ వద్ద జ్ఞానం, సాంకేతికత ఉన్నాయి. పరిశ్రమల వద్ద భారీ స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఉంది. స్టార్టప్‌లు నూతన ఆవిష్కరణలు, వేగవంతమైన కార్యాచరణను తీసుకొస్తాయి. యువత వద్ద నవభారత నిర్మాణ స్వప్నం ఉంది. ఈ నాలుగు శక్తులు ఒకే దిశగా కలిసి ముందుకు సాగితే సాధించలేని లక్ష్యం ఏదీ ఉండదు" అని ఆయన అన్నారు.

వికసిత భారత్ లక్ష్యం కేవలం ఆర్థికంగా బలమైన దేశాన్ని నిర్మించడం మాత్రమే కాదని, సాంకేతికంగా స్వావలంబన కలిగిన, సామాజికంగా సమగ్ర, పర్యావరణపరంగా సుస్థిరమైన, వ్యూహాత్మకంగా సురక్షితమైన దేశాన్ని నిర్మించడమని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

"2047 నాటికి కీలక సాంకేతిక రంగాల్లో ఆత్మనిర్భరత సాధించాలి. దేశీయ ఉత్పత్తి శాతం గణనీయంగా పెరగాలి. రక్షణ ఎగుమతులు అనేక రెట్లు వృద్ధి చెందాలి. ప్రపంచ సరఫరా గొలుసుల్లో భారత్‌కు బలమైన స్థానం ఏర్పడాలి" అని ఆయన పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత కొన్నేళ్లుగా రక్షణ రంగంలో చేపట్టిన అపూర్వ సంస్కరణలను రక్షణ మంత్రి వివరించారు. పాజిటివ్ ఇండిజనైజేషన్ జాబితాల ప్రకటన, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం, అణజుశ, ూాణఘ× పథకాలు, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి స్వావలంబన దిశగా ముందుకు సాగేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి బడ్జెట్‌లో 25 శాతం ప్రైవేట్ రంగానికి కేటాయించాలనే నిర్ణయం వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు.

టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా స్టార్టప్‌లకు గ్రాంట్లు అందిస్తున్నామని, అనేక సాంకేతిక పరిజ్ఞానాలు ఇప్పటికే ఉత్పత్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. అణజుశ ద్వారా రక్షణ రంగంలో కొత్త ఆవిష్కరణల వ్యవస్థ ఏర్పడిందని, వాస్తవ కార్యాచరణ అవసరాలను ఆధారంగా చేసుకొని స్టార్టప్‌లు కొత్త పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నాయని వివరించారు.

స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలను భారతదేశంలో నూతన ఆవిష్కరణలకు కొత్త పతాకధారులుగా అభివర్ణించిన రాజ్‌నాథ్ సింగ్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో వాటి పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో పాటు ప్రధాన రక్షణ వ్యవస్థలకు అవసరమైన విడిభాగాలు, ఉప వ్యవస్థలను ఇవి అభివృద్ధి చేస్తున్నాయని పేర్కొన్నారు.

పెద్ద పరిశ్రమలతోపాటు ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను కూడా రక్షణ సరఫరా గొలుసులో అంతర్భాగాలుగా చేర్చాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. కొత్త విధాన కార్యక్రమాలు పరిశ్రమలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

పరిశ్రమల ఆధ్వర్యంలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడం, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకు నిధులు, మార్గదర్శకత్వం అందించడం, విద్యాసంస్థలు–పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడం, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్‌సోనిక్స్, డైరెక్టెడ్ ఎనర్జీ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం కొత్త విధానాల ప్రధాన లక్ష్యాలని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

రక్షణ ఉత్పత్తులను దిగుమతి చేసుకునే దేశం నుంచి ఎగుమతి చేసే దేశంగా భారత్ వేగంగా మారుతున్న తరుణంలో డ్రోన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు ఆవిష్కరణలను మరింత వేగవంతం చేయగలవని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల భారత సాంకేతిక, వ్యూహాత్మక సామర్థ్యాలు మరింత ఉన్నత స్థాయికి చేరతాయని తెలిపారు.

"ఎంఎస్ఎంఈలు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రక్షణ రంగ వ్యవస్థకు కూడా అవి కీలక బలం. నాణ్యత, సమయానుకూల సరఫరా, ఆవిష్కరణ, ప్రపంచ ప్రమాణాలపై నిరంతరం దృష్టి పెట్టాలి. అదే సమయంలో పెద్ద కంపెనీలతో భాగస్వామ్యాలను మరింత విస్తరించాలి" అని ఆయన సూచించారు.

సొంత సాంకేతికత కలిగిన దేశానికే తన భవిష్యత్తును తానే తీర్చిదిద్దుకునే శక్తి ఉంటుందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. స్వావలంబన దేశ స్వభావంలో, ఆలోచనా విధానంలో అంతర్భాగంగా మారాలని ఆయన అన్నారు.

"ఈ రోజు కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో పెట్టుబడులు పెట్టే సంస్థలే రేపటి నాయకులుగా ఎదుగుతాయి. భవిష్యత్ యుద్ధాల్లో సాంకేతికతలో ముందుండే దేశానికే వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రక్షణ కార్యదర్శి, రక్షణ పరిశోధన, అభివృద్ధి విభాగం కార్యదర్శి, డీఆర్‌డీఓ చైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, 'వార్తా సే వికాస్' అనే ఇతివృత్తంతో నిర్వహించిన విమర్శ 2026 కార్యక్రమాన్ని అత్యాధునిక వాణిజ్య ఆవిష్కరణలను దేశ రక్షణ సంసిద్ధతతో అనుసంధానించేందుకు, ప్రైవేట్ రంగ సామర్థ్యాలను రక్షణ వ్యవస్థలో ప్రధాన భాగంగా సమగ్రంగాచేర్చేందుకు వ్యూహాత్మకంగా రూపొందించినట్లు తెలిపారు.

సాధారణ కొనుగోలుదారు–విక్రేత సంబంధం నుంచి దేశ భద్రతా వ్యవస్థను పరస్పర సహకారంతో, సంయుక్తంగా సాంకేతికతను అభివృద్ధి చేసే వ్యవస్థగా మార్చడంలో ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన స్వావలంబన కార్యక్రమాల ఫలితంగా ఇటీవలి సంవత్సరాల్లో రక్షణ రంగంలో గణనీయమైన మార్పు చోటుచేసుకుందని రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు.

"సాంకేతిక పరిజ్ఞాన బదిలీ విస్తరణ ద్వారా రక్షణ దళాల అవసరాలను తీర్చేందుకు సమాంతర ఉత్పత్తి వ్యవస్థలను ఏర్పాటు చేయడం సాధ్యమైంది. దీని వల్ల ఎంఎస్ఎంఈలు ప్రత్యక్షంగా లాభపడుతున్నాయి. గతంలో పరిమిత తయారీ సామర్థ్యాన్ని అడ్డుకున్న సమస్యలను కూడా అధిగమించగలిగాం. ఇప్పటివరకు 1,100కు పైగా పరిశ్రమలకు 2,300కు పైగా సాంకేతిక పరిజ్ఞాన బదిలీలు అందించాం. ప్రస్తుతం డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సుమారు 50 క్షిపణులకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాలను పరిశ్రమలకు అందుబాటులో ఉంచాం" అని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో 'డిఫెన్స్ సిస్టమ్స్ ఫర్ రెసిలియంట్ భారత్ -- అడ్వాన్సింగ్ ఆత్మనిర్భరత ఇన్ డిఫెన్స్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. 2014 నుంచి 2026 మధ్య కాలంలో డీఆర్‌డీఓ సాంకేతిక క్లస్టర్లు అభివృద్ధి చేసిన ప్రధాన రక్షణ వ్యవస్థల వివరాలను ఇందులో పొందుపరిచారు.

అలాగే డీఆర్‌డీఓలో మానవ వనరుల అవుట్‌సోర్సింగ్ సేవా ఒప్పందాలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశారు. డీఆర్‌డీఓ ప్రయోగశాలల్లో మానవ వనరుల అవుట్‌సోర్సింగ్‌కు సంబంధించి సేవా ప్రమాణాల రూపకల్పన, తగిన సేవా సంస్థల ఎంపిక, ఒప్పందాల నిర్వహణ, పనితీరు పర్యవేక్షణ, ఒప్పందపరమైన, చట్టపరమైన నిబంధనల అమలుకు ఈ మార్గదర్శకాలు సమగ్ర విధానాన్ని అందిస్తాయి.

రక్షణ ఉత్పత్తి కార్యదర్శి సంజీవ్ కుమార్, రక్షణ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి విశ్వజిత్ సహాయ్, డీఆర్‌డీఓ విశిష్ట శాస్త్రవేత్త, డైరెక్టర్ జనరల్ (ప్రొడక్షన్ కోఆర్డినేషన్ అండ్ సర్వీసెస్ ఇంటరాక్షన్) డాక్టర్ చంద్రికా కౌశిక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాంకేతిక సమావేశాల్లో డీఆర్‌డీఓ సాంకేతిక క్లస్టర్ల డైరెక్టర్లు జనరల్‌లు ఏరోనాటికల్ సిస్టమ్స్, క్షిపణులు, ఆయుధ వ్యవస్థలు, మైక్రోఎలక్ట్రానిక్స్, నౌకాదళ వ్యవస్థలకు సంబంధించిన సాంకేతిక రోడ్‌మ్యాప్‌లను వివరించారు.

విధానపరమైన అనుమతులను సరళీకరించడం, డీఆర్‌డీఓ సదుపాయాలను వేగంగా వినియోగించుకునే అవకాశం కల్పించడం, లైసెన్సింగ్ ప్రక్రియకు పట్టే సమయాన్ని తగ్గించడం లక్ష్యంగా డీఆర్‌డీఓ ప్రధాన కార్యాలయం పలు కొత్త కార్యక్రమాలను పరిచయం చేసింది.

ఉన్నతస్థాయి ప్యానెల్ చర్చలో డీఆర్‌డీఓ, రక్షణ ఉత్పత్తి విభాగం (ఋఋ), రక్షణ దళాలకు చెందిన సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమలు వేగంగా స్వీకరించే విధానాలు, డెవలప్‌మెంట్–కమ్–ప్రొడక్షన్ పార్ట్‌నర్ నమూనాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాలను వేగంగా సైనిక సేవల్లోకి తీసుకురావడంపై చర్చించారు.

ఈ ప్రధాన కార్యక్రమంలో 250 మందికి పైగా రక్షణ పరిశ్రమల ప్రతినిధులు, పరిశ్రమల సంఘాల ప్రతినిధులు, సీనియర్ పౌర, సైనిక అధికారులు, డీఆర్‌డీఓ సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. డీపీఐఐటీ కార్యదర్శి కూడా సమావేశానికి హాజరయ్యారు.

దేశ రక్షణ–పారిశ్రామిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన విమర్శ 2026, డీఆర్‌డీఓ సాంకేతిక పరిశోధనను కొత్తగా ఎదుగుతున్న డీప్‌టెక్ స్టార్టప్‌లు, స్థిరపడిన తయారీ వ్యవస్థతో అనుసంధానించేందుకు నిర్మాణాత్మక వేదికగా నిలిచింది. ప్రైవేట్ రంగం మరింత చురుకుగా పాల్గొనేందుకు వేగవంతమైన, పారదర్శకమైన, సహకారపూర్వక వాతావరణాన్ని ఈ కార్యక్రమం సృష్టించింది.

## హిట్ మెషీన్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా చంద్ర సిద్ధార్థ్ 'ఈ పాట కోరినవారు...' టీజర్ విడుదల - ఈ శుక్రవారమే సినిమా రిలీజ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

'ఆ నలుగురు', 'మధుమాసం', 'అందరి బంధువయా', 'ఇదీ సంగతి', 'ఆటగదరా శివా' తదితర సినిమాలతో విలక్షణ దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్నారు చంద్ర సిద్ధార్థ్. ఆయన తెరకెక్కించిన తాజా సినిమా 'ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు'. ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా... అనేది ఉపశీర్షిక. తెలుగు సినిమా చరిత్రలో అత్యంత పొడవైన టైటిల్‌తో వస్తున్న సినిమాగా రికార్డులకు ఎక్కింది. ప్రముఖ దర్శక రచయిత మదన్ అందించిన కథతో వై.వి.సత్యనారాయణ రాజు సమర్పణలో ఫిల్మోత్సవ్ పతాకంపై చంద్ర సిద్ధార్థ్ నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న విడుదల కానుంది. బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా టీజర్ విడుదల చేశారు.



Presenter Satyanarayana Raju, Chandra Siddardh, Anil Ravipudi, Hero Harsha

'ఈ పాట కోరినవారు...' టీజర్ విడుదల చేసిన అనిల్ రావిపూడి, సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "ఇంత పెద్ద టైటిల్‌తో సినిమా రావడం ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చంద్ర సిద్ధార్థ్ గారి దగ్గర 'మధుమాసం', 'హౌస్‌ఫుల్', 'అందరి బంధువయా' చిత్రాలకు నేను స్క్రిప్ట్ విభాగంలో పని చేశాను. ఆయన సెన్సిబుల్ సినిమాలు తీశారు. పొడవాటి టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని ఆశిస్తున్నాను" అని చెప్పారు.

దర్శక నిర్మాత చంద్ర సిద్ధార్థ్ మాట్లాడుతూ... "మా సినిమా టీజర్ విడుదల చేసిన అనిల్ రావిపూడి గారికి థాంక్స్. మేం అడిగిన వెంటనే ఓకే చెప్పారు. ఆయన బిజీ షెడ్యూల్‌లో మాకు కొంత టైమ్ ఇచ్చారు. ఆయనకు టైటిల్, టీజర్ నచ్చడం పాజిటివ్ సైన్. మాకు సంతోషంగా ఉంది. టైటిల్ రెస్పాన్స్ బావుంది. ఆడియన్స్ అందరిలో సినిమాపై క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు తెలుగులో వచ్చిన థ్రిల్లర్ సినిమాల్లో ఇదొక డిఫరెంట్ సినిమా అవుతుంది. థియేటర్లలో మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం" అని అన్నారు.

హర్ష హీరోగా, అమైరా గోస్వామి, సుజనా రెడ్డి హీరోయిన్లుగా పరిచయమవుతున్న 'ఈ పాట కోరినవారు...' సినిమాలో ఇనాయా సుల్తానా, రవివర్మ, అశోక్ వర్ధన్, రేఖా నిరోషా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. టీజర్ విషయానికి వస్తే... 'నీ రేడియో కావాలి' అంటూ హీరో హర్ష ఒకరి ఇంటికి వెళతాడు. అక్కడ రేఖా నిరోషా 'నేను వద్దా' అని అడుగుతారు. అది చూసి ఆమె భర్త ఓ లుక్ ఇస్తారు. తర్వాత 'ఇంత అందంగా ఉన్నారు. మిమ్మల్ని ఎలా వదులుకున్నారు' అని ఇనాయ సుల్తానాను అడిగితే... 'ఎప్పుడూ మీరే వదిలేయాలా? మేం వదలకూడదా' అని ఆమె సమాధానం ఇస్తారు. ప్రేయసిని షేర్ చేసుకోవాలనుకునే ప్రియుడు, పెళ్లి పీటల మీద భర్తతో పాటు మరొకరు కావాలని కోరిన భార్య వంటి సన్నివేశాలు సినిమాపై ఆసక్తి పెంచాయి. ఈ మిస్టికల్ మ్యూజికల్ థ్రిల్లర్ మీద అంచనాలు పెంచాయి.

'ఆ నలుగురు'తో మానవ సంబంధాలు, భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించిన చంద్ర సిద్ధార్థ్, ఈసారి ఆధునిక థ్రిల్లర్ నేపథ్యంతో మరో భిన్నమైన చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. సంగీతం, ధ్వని, మానవ మెదడు మధ్య ఉన్న సంబంధాన్ని కథలో కీలకంగా మలుస్తూ రూపొందిన చిత్రమిది. సౌండ్ థెరపీ, బ్రెయిన్ మ్యాపింగ్, మెమరీస్, గిల్ట్ వంటి అంశాలను మిస్టరీ కథనంతో మేళవించిన చిత్రమిది.

హర్ష, అమైరా గోస్వామి, సుజనా రెడ్డి, ఇనాయా సుల్తానా, రవివర్మ అనిరుధ్ శ్రీవాస్తవ, అశోక్‌వర్ధన్, రేఖా నిరోషా, సన్నీ, గిరి తదితరులు నటించిన

ఈ చిత్రానికి కథ: మదన్,
సంగీతం: జే రెక్స్,
పాటలు: చంద్ర సిద్ధార్థ్,
మాటలు: పులగం చిన్నారాయణ,
ఆర్ట్: అంజి కొయ్యల,
సినిమాటోగ్రఫీ: సామ్ సుప్రీత్ ,
ఎడిటింగ్: బొబ్బిలి భానుప్రకాశ్, గిరిధర్,
సహ నిర్మాతలు: అగస్త్య మంజు, సాగర్, మహి,
సమర్పణ: వై.వి.సత్యనారాయణ రాజు,
నిర్మాత - స్క్రీన్ ప్లే - దర్శకత్వం: చంద్ర సిద్ధార్థ్.

## వరల్డ్ వైడ్‌గా 65 కోట్లకు పైగా గ్రాస్ సాధించి రికార్డ్ కలెక్షన్‌లతో దూసుకుపోతోన్న 'మండాడి'

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్ మీద సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన చిత్రం 'మండాడి'. ఈ సినిమాని ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. ఈ మూవీలో సూరి, సుహాస్, మహిమా నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి సెప్టెంబర్ 10న రిలీజ్ చేశారు. మంచి విజయంతో దూసుకుపోతోన్న ఈ సినిమాకి రికార్డ్ కలెక్షన్స్ వస్తున్నాయి.తమిళ, తెలుగు భాషల్లోనే కాకుండా రిలీజ్ చేసిన అన్ని చోట్లా 'మండాడి'కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకు ఈ సినిమాకి 65 కోట్లకు పైగా గ్రాస్ వచ్చింది. వరల్డ్ వైడ్‌గా 'మండాడి' 65 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టిందని మేకర్స్ అధికారికంగా పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రం ముమ్మందు మరిన్ని రికార్డుల్ని బ్రేక్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సూరి, సుహాస్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా 'మండాడి' నిలవనుందని సమాచారం.

'మండాడి' సినిమాలోని బోట్ సీక్వెన్స్, రేసింగ్ సీన్స్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయని రిపోర్ట్ వచ్చింది. 'మండాడి' సినిమాకి కథిర్ అందించిన విజువల్స్, జీవీ ప్రకాష్ బీజీఎం, పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బరాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ సినిమాకి హైలెట్‌గా నిలిచాయి. సూరి, సుహాస్ నటన, వారి పాత్రలు సినిమాని నిలబెట్టాయి. ఇక ఈ చిత్రాన్ని వీక్షించి రజినీకాంత్,




వెట్రిమారన్ వంటి వారు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.

నటీనటులు : సూరి, సుహాస్, మహిమా నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు

**సాంకేతిక బృందం**

బ్యానర్ : ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్సమర్పణ : ఎల్రెడ్ కుమార్
క్రియేటివ్ ప్రొడ్యూసర్ : వెట్రిమారన్నిర్మాత : ఎల్రెడ్ కుమార్
సహ నిర్మాత : మణికందన్దర్శకుడు : మతిమారన్ పుగళేందిసంగీతం : జి.వి. ప్రకాష్ కుమార్కెమెరామెన్ : ఎస్.ఆర్. కథిర్ఎడిటింగ్ : ప్రదీప్ ఇ. రాఘవ్యాక్షన్ : పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బరాయన్, మహేష్ మాథ్యూప్రొడక్షన్ డిజైన్ : డి.ఆర్.కె. కిరణ్పీఆర్వో : సాయి సతీష్

## "కింగ్డమ్" సినిమాకు బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా సైమా అవార్డ్ అందుకున్న హీరో సత్యదేవ్ కు శుభాకాంక్షలు తెలిపిన "ఎస్ డి 15" టీమ్




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్ రీసెంట్ గా జరిగిన సైమా అవార్డ్స్ లో బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా అవార్డ్ అందుకున్నారు. ఇది ఆయనకు ఫస్ట్ సైమా అవార్డ్. కింగ్డమ్ సినిమాలో నటనకు గానూ సత్యదేవ్ ను ఈ అవార్డ్ వరించింది. ఈ నేపథ్యంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది "ఎస్ డి 15" మూవీ టీమ్. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న ఈ 15వ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. కింగ్డమ్ సినిమాలో హీరో విజయ్ దేవరకొండ సోదరుడిగా శివ పాత్రలో సత్యదేవ్ నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు.

"ఎస్ డి 15" సినిమాను త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మినారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. ఈ సినిమా నటుడిగా సత్యదేవ్ లోని కొత్త కోణాన్ని వెండితెరపై ఆవిష్కరించబోతోంది.

## రేపు లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ చేతుల మీదుగా అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీవాస్, గౌతమ్ తిన్ననూరి, రశ్మిక మందన్న, అనిరుధ్ ల కలయికలో "భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి" బయోపిక్ లాంఛ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

తన అమృత గాత్రంతో ప్రపంచవ్యాప్తంగా శ్రోతలను దశాబ్దాల పాటు ఉర్రూతలూగించిన సంగీత సామ్రాజ్ఞి, గాయని భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవిత చరిత్రను సినిమాగా రూపొందించే భారీ ప్రయత్నం చేయబోతున్నారు విజనరీ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీ వాస్. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఎంఎస్ సుబ్బులక్ష్మిగా నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. రేపు ఎంఎస్ సుబ్బులక్ష్మి 110వ జయంతి సందర్భంగా ఈ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ను లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ చేతుల మీదుగా ప్రారంభించబోతున్నారు. రేపు చెన్నైలోని మ్యూజిక్ అకాడెమీ వేదికగా భారీ ఈవెంట్ నిర్వహించనున్నారు.

తన నట ప్రతిభతో దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్న హీరోయిన్ రశ్మిక మందన్న ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్రలో జీవించబోతున్నారు. ఎంఎస్ సుబ్బులక్ష్మి బయోపిక్ అనౌన్స్ మెంట్ సంగీత ప్రియుల్లో ఆనందాన్ని నింపుతోంది. వరల్డ్ క్లాస్ మేకింగ్, హై టెక్నికల్ వ్యాల్యూస్ తో ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

నటీనటులు - రశ్మిక మందన్న, తదితరులు

టెక్నికల్ టీమ్మ్యూజిక్ - అనిరుధ్ రవిచందర్ప్రొడ్యూసర్స్ - అల్లు అరవింద్, రాక్ లైన్ వెంకటేష్, బన్నీవాస్డైరెక్టర్ - గౌతమ్ తిన్ననూరి











## మహిళల కోసం 'సూపర్ షీ ఛాలెంజ్' అనౌన్స్ చేసిన "కిల్లర్" మేకర్స్. విజేతలకు రూ. 1లక్షా, 40 వేల క్యాష్ ప్రైజ్ అక్టోబర్ 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సెన్సేషనల్ సై ఫై థ్రిల్లర్ మూవీ "కిల్లర్"

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

'జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్ రోల్స్ లో నటిస్తున్న సెన్సేషనల్ సై ఫై థ్రిల్లర్ మూవీ "కిల్లర్". మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. "కిల్లర్" సినిమా అక్టోబర్ 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ రాబోతోంది.ఈ రోజు మహిళల కోసం "కిల్లర్" సినిమా మేకర్స్ సూపర్ షీ ఛాలెంజ్ ను అనౌన్స్ చేశారు. రాత్రికి రాత్రే మీకు సూపర్ పవర్ వస్తే ఏం చేస్తారో చెబుతూ రీల్స్ చేసి పంపితే వారిలో బెస్ట్ రీల్స్ చేసిన పది మందికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. అలాగే తమ ఆన్సర్స్ ను టెక్స్ట్ మెసేజ్ పంపిన వారిలో బెస్ట్ ఆన్సర్స్ పంపిన 20 మంది ఒక్కొక్కరు 2 వేల రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ అందుకోవచ్చు. త్వరలో జరగనున్న కిల్లర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజేతలను వేదిక మీదకు పిలిచి ఈ క్యాష్ ప్రైజ్ అందిస్తారు. ఔత్సాహికులు తమ రీల్స్, టెక్స్ట్ మెసేజ్ లు హీరోయిన్ జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ అక్కౌంట్ కు ట్యాగ్ చేసి, # SuperSHE # KilleR అనే హ్యాష్ ట్యాగ్స్ రాయాలి. ఈ వివరాలను వెల్లడిస్తూ హీరోయిన్ జ్యోతి పూర్వజ్ ఓ స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు.

ఓవర్సీస్ లో "కిల్లర్" మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఓఎంజి పిక్చర్స్ ఈ సినిమాను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఈ సంస్థ "కిల్లర్" సినిమాను అమెరికా, యూరప్, కెనడా, అరబ్ దేశాలు, మలేషియా, న్యూజిలాండ్, రష్యా వంటి దేశాల్లో విడుదల చేయబోతోంది.

నటీనటులు - జ్యోతి పూర్వజ్, పూర్వాజ్ , మనీష్ గిలాడ, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి, తదితరులు

టెక్నికల్ టీమ్రచన, ఎడిటింగ్, దర్శకత్వం - పూర్వాజ్సమర్పణ - ఉర్వీశ్ పూర్వజ్ప్రొడ్యూసర్స్ - పూర్వాజ్, పద్మనాభరెడ్డి.ఎ.డీవోపీ - జగదీశ్ బొమ్మిశెట్టిస్క్రీన్ ప్లే ఎడిటర్ - పూర్వాజ్మ్యూజిక్ - ఆశీర్వాద్, సుమన్ జీవచీఫ్ ఎడిటర్ - బి.మనోజ్ కుమార్మాస్టర్ చీఫ్ ఎడిటర్ - శివ శర్వాణి
కాస్ట్యూమ్ డిజైన్ - ఉదయశ్రీ పూర్వజ్ఆర్ట్ డైరెక్షన్ - మణియాక్షన్ కొరియోగ్రఫీ - రాజ్ కుమార్ గంగపుత్రలైన్ ప్రొడ్యూసర్స్ - దశరథ మాధవ్, సీతారామారావుఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - డీఎస్ బాషడీఐ - మయసభ స్టూడియోస్పీఆర్ఓ - గాంధ్ల శ్రీనివాస్ ( జి.ఎస్. మీడియా )

## అతుల్ ఇండియా మూవీస్ మొట్టమొదటి గుజరాతీ పాన్-ఇండియా చిత్రం 'శ్రీ కేసరి నందన్'ను ప్రకటించింది: 2027 రామనవమి నాడు 7 భాషల్లో ఘనంగా విడుదల.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

అతుల్ ఇండియా మూవీస్ నిర్మించి, అతుల్ ఎం. బోసమియా సమర్పించిన 'శ్రీ కేసరి నందన్', గుజరాతీ చిత్ర పరిశ్రమ నుండి మొట్టమొదటి పాన్-ఇండియా చిత్రంగా చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్ గుజరాతీ సినిమాకు ఒక సువర్ణ అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది.

అతుల్ ఇండియా మూవీస్ మొట్టమొదటి గుజరాతీ పాన్-ఇండియా చిత్రం 'శ్రీ కేసరి నందన్'ను ప్రకటించింది: 2027 రామనవమి నాడు 7 భాషల్లో ఘనంగా విడుదల.

అతుల్ ఇండియా మూవీస్ నిర్మించి, అతుల్ ఎం. బోసమియా సమర్పించిన 'శ్రీ కేసరి నందన్', గుజరాతీ చిత్ర పరిశ్రమ నుండి మొట్టమొదటి పాన్-ఇండియా చిత్రంగా చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్ గుజరాతీ సినిమాకు ఒక సువర్ణ అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది.

శ్రీ కేసరి నందన్ సినిమా: గుజరాతీ సినిమా చరిత్రలో ఒక కొత్త, సువర్ణ అధ్యాయం లిఖించబడబోతోంది. నిర్మాత అతుల్ ఎం. బోసమియా, అతుల్ ఇండియా మూవీస్ బ్యానర్‌పై, గుజరాతీ చిత్ర పరిశ్రమ యొక్క మొట్టమొదటి 'పాన్-ఇండియా' చిత్రం 'శ్రీ కేసరి నందన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుజరాతీ చిత్ర పరిశ్రమకు ఒక కొత్త గుర్తింపును ఇవ్వాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్, గుజరాతీలోనే కాకుండా మొత్తం 7 భారతీయ భాషలైన హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మరియు బెంగాలీలలో విడుదల కానుంది.

దక్షిణాది మరియు గుజరాత్ ప్రతిభావంతుల అద్భుతమైన సంగమం

సినీ ప్రతిభ యొక్క ఈ అద్భుతమైన కలయిక అయిన 'శ్రీ కేసరి నందన్' చిత్రానికి, అవార్డు గ్రహీత అయిన తమిళ చిత్రనిర్మాత సబ్రినాథన్ ముత్తుపాండియన్ రచన మరియు దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ప్రముఖ నటులు అర్పిత రాంకా మరియు మౌలిక్ చౌహాన్ ప్రధాన పాత్రలలో నటించగా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన నటీనటులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రముఖ ఛాయాగ్రాహకుడు సుభాష్ దండపాణి ఈ చిత్రానికి అంతర్జాతీయ స్థాయి దృశ్యరూపాన్ని అందించడానికి కెమెరా బాధ్యతలు చేపట్టగా, ప్రముఖ కన్నడ సంగీత స్వరకర్త అభినందన్ కశ్యప్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మహిపాల్ సింగ్ రాణావత్, రాజేష్ ఠాకూర్, హిరెన్ పటేల్ మరియు పరేష్ జగ్దా ఈ భారీ బడ్జెట్ చిత్రానికి అసోసియేట్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

అతుల్ ఇండియా మూవీస్ ప్రకటించిన తొలి గుజరాతీ పాన్-ఇండియా చిత్రం 'శ్రీ కేసరి నందన్': 2027 రామనవమి నాడు 7 భాషల్లో ఘనంగా విడుదల

అతుల్ ఇండియా మూవీస్ నిర్మించి, అతుల్ ఎం. బోసమియా సమర్పిస్తున్న 'శ్రీ కేసరి నందన్', గుజరాతీ చిత్ర పరిశ్రమ నుండి మొట్టమొదటి పాన్-ఇండియా చిత్రంగా చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్ గుజరాతీ సినిమాకు ఒక సువర్ణ అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది.

శ్రీ కేసరి నందన్ చిత్రం: గుజరాతీ సినిమా చరిత్రలో ఒక కొత్త, సువర్ణ అధ్యాయం లిఖించబడబోతోంది. అతుల్ ఇండియా మూవీస్ బ్యానర్‌పై నిర్మాత అతుల్ ఎం. బోసమియా, గుజరాతీ చిత్ర పరిశ్రమ యొక్క మొట్టమొదటి 'పాన్-ఇండియా' చిత్రం 'శ్రీ కేసరి నందన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుజరాతీ చిత్ర పరిశ్రమకు ఒక కొత్త గుర్తింపును ఇవ్వాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్, గుజరాతీలోనే కాకుండా మొత్తం 7 భారతీయ భాషలైన హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మరియు బెంగాలీలలో విడుదల కానుంది.

దక్షిణాది మరియు గుజరాత్ ప్రతిభావంతుల అద్భుతమైన సంగమం

సినీ ప్రతిభ యొక్క ఈ అద్భుతమైన కలయిక అయిన 'శ్రీ కేసరి నందన్' చిత్రానికి, అవార్డు గ్రహీత అయిన తమిళ చిత్రనిర్మాత సబ్రినాథన్ ముత్తుపాండియన్ రచన మరియు దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ప్రముఖ నటులు అర్పిత రాంకా మరియు మౌలిక్ చౌహాన్ ప్రధాన పాత్రలలో నటించగా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన నటీనటులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రముఖ ఛాయాగ్రాహకుడు సుభాష్ దండపాణి ఈ చిత్రానికి అంతర్జాతీయ స్థాయి దృశ్యరూపాన్ని అందించడానికి కెమెరా బాధ్యతలు చేపట్టగా, ప్రముఖ కన్నడ సంగీత స్వరకర్త అభినందన్ కశ్యప్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మహిపాల్ సింగ్ రాణావత్, రాజేష్ ఠాకూర్, హిరెన్ పటేల్ మరియు పరేష్ జగ్దా ఈ భారీ బడ్జెట్ చిత్రానికి అసోసియేట్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.


భక్తి మరియు సంస్కృతి యొక్క అద్భుత సమ్మేళనం

విశ్వాసం, భక్తి, వారసత్వం మరియు పరివర్తన అనే దైవిక ఇతివృత్తం ఆధారంగా, 'శ్రీ కేసరి నందన్' ఒక సాంప్రదాయ కథను ఆధునిక సాంకేతికత మరియు దక్షిణ భారత శైలితో ఒక గొప్ప చలనచిత్ర స్థాయిలో ప్రదర్శించనుంది. గుజరాతీ సాంస్కృతిక విలువలను దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు అందించడంలో ఇది ఒక మైలురాయి ప్రయత్నం. ఈ బృహత్తర చిత్రం 2027 రామనవమి పవిత్రమైన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా సినిమా హాళ్లలో విడుదల కానుంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
బుధవారం,సెప్టెంబర్,16, 2026
www.trinetnews.com

## అక్టోబర్ 2న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోన్న 'అనకాపల్లి' చిత్రం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నటిస్తూ, నిర్మించిన రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లేని అందించారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్‌లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఇక ఆగస్ట్ నెలలోనే ఈ మూవీని అనకాపల్లి ప్రజలకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.



'అనకాపల్లి' సినిమాని అనకాపల్లి ప్రజలు వీక్షించి అద్భుతమైన రెస్పాన్స్‌ను అందించారు. ఈ మూవీని



తెలుగులో పాటుగా తమిళంలోనూ భారీ ఎత్తున విడుదల చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. అక్టోబర్ 2న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రధాన పాత్రల్ని చూపిస్తూ వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ ఇప్పుడు అందరిలోనూ మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేస్తోంది.
మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి, పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంస్థలు కలిసి ఈ సినిమాని అక్టోబర్ 2న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నాయి. ఈ చిత్రానికి మాయా.వి కెమెరామెన్‌గా, శ్రీకృష్ణ అట్టలూరి ఎడిటర్‌గా పని చేశారు. త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ చిత్రానికి ఉదయ్ భాగవతుల డైలాగ్ రైటర్‌గా వర్క్ చేశారు.
తారాగణం : విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప, త్రినాథ రావు నక్కిన, ఇంద్రజ అబ్బర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాండ్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు

**సాంకేతిక సిబ్బంది:**
బ్యానర్: భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్
నిర్మాతలు: కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన,సహ నిర్మాత: కాండ్రేగుల కుమార్ రాజా, కథ & స్క్రీన్‌ప్లే: త్రినాథరావు నక్కినదర్శకుడు: ఖగేష్ తమ్మినేనిడీ ఓ పి : మాయా. వి
సంగీతం: దేవ్ జండ్ఎడిటర్: శ్రీకృష్ణ అట్టలూరి ,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సెట్రామరాజు మల్లెల సంభాషణలు: ఉదయ్ భాగవతులప్రొడక్షన్ డిజైనర్: రఘు కులకర్ణికొరియోగ్రఫీ: శేఖర్ ఎజీ, యష్ మాస్టర్, జిత్తు మాస్టర్కాస్ట్యూమ్ డిజైనర్: సూర్య కొయ్యసాహిత్యం: అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లెఅదనపు పాటలు: వి.కిరణ్ కుమారకో–డైరెక్టర్: రమేష్ బాబు యేపాటిసౌండ్ ఎఫెక్ట్స్: హేమంత్‌డి ఐ : రెడ్ ఓచర్రంగు: ఎం. రాజు రెడ్డిలైన్ ప్రొడ్యూసర్: చీమూా సురేష్ప్రొడక్షన్ కంట్రోలర్: చందు దేశెట్టిపీఆర్ఓ : సాయి సతీష్ మార్కెటింగ్: స్టార్ సర్కిల్

## 'ది ప్యారడైజ్' లో నేను చేసిన బిర్యానీ క్యారెక్టర్ చాలా సీరియస్‌గా ఉంటుంది. నాని గారితో కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. 'ది ప్యారడైజ్' అందరికీ గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: సంపూర్ణేష్ బాబు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించిన సంపూర్ణేష్ బాబు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



బిర్యాని క్యారెక్టర్ తో అందరినీ సర్ ప్రైజ్ చేశారు కదా?
-డైరెక్టర్ శ్రీకాంత్ గారి దగ్గర నుంచి కాల్ వచ్చింది. వెళ్లి కలిసాను. అందులో బిర్యాని క్యారెక్టర్ చెప్పినప్పుడు నాకు చాలా కొత్తగా అనిపించింది. ఇప్పటివరకు నేను అలాంటి క్యారెక్టర్ చేయలేదు. చాలా సీరియస్ గా ఉంటుంది. ఇప్పటివరకు నేను చేసిన అన్ని పాత్రలకు చాలా డిఫరెంట్ గా ఉంటుంది .
-ఇందులో నాని గారికి బెస్ట్ ఫ్రెండ్ క్యారెక్టర్ చేస్తున్నాను. సినిమా త్రూ అవుట్ నా క్యారెక్టర్ ఉంటుంది.
మీరు కామెడీ నుంచి ఒక్కసారి ఇలాంటి సీరియస్ రోల్ చేయడం ఎలా అనిపించింది?
-మూడు సంవత్సరాల క్రితం నాకు ఇలాంటి క్యారెక్టర్ వచ్చి ఉంటే నా కెరీర్ లో జరిగిన కొన్ని మిస్టేక్స్ జరిగేవికావు. నాని అన్న, శ్రీకాంత్ గారితో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.
-నేను ఇంత పెద్ద సినిమా ఎప్పుడు చేయలేదు. నా మీద మేకర్స్ చాలా నమ్మకం పెట్టారు. వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టాలని నా వంతు కృషి చేశాను.
నాని గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?
-నాని గారు నాకు చాలా కంఫర్ట్ ఇచ్చారు.ఇంత పెద్ద సినిమాలో ఇన్ని రోజులు పనిచేయడం నాకు ఇదే మొదటిసారి. షూటింగ్ సెట్లో నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. నాని గారి డెడికేషన్ అద్భుతం. నేను ఏదైనా చక్కగా పర్ఫార్మ్ చేస్తే మెచ్చుకునేవారు.
ఈ ఆఫర్ రావడం వెనుక సాయి రాజేష్ గారు ఉన్నారు అని విన్నాం?
-అవునండి. నాకు సాయి రాజేష్ గారి ఫోన్ చేసి నీకు శ్రీకాంత్ గారి ఆఫీస్ నుంచి ఫోన్ వస్తుంది చక్కగా మాట్లాడి క్యారెక్టర్ చేయమని చెప్పారు. సాయి రాజేష్ గారు శ్రీకాంత్ గారు చాలా మంచి ఫ్రెండ్స్.
మీరు మోహన్ బాబు గారి బ్యానర్ లో ఒక సినిమా చేశారు.. ఇప్పుడు ఆయనతో కలిసి నటిస్తున్నారు ఎలా అనిపిస్తుంది?
-చాలా హ్యాపీ అండి. నేను మోహన్ బాబు గారితో నటించడానికి చాలా కాలం ఎదురు చూశాను. ఇందులో మా కాంబినేషన్లో సీన్స్ ఉన్నాయని చెప్పగానే చాలా ఆనందంగా అనిపించింది. ఎప్పటినుంచో ఉన్న కల నెరవేరినట్టుగా అనిపించింది.
క్యారెక్టర్ చేయడానికి ఫిజికల్‌గా ఎలాంటి ఛాలెంజ్ ఎదుర్కొన్నారు?
-ఈ పాత్ర కోసం బరువు తగ్గమని చెప్పారు. తగ్గాను. అలాగే జట్టు గడ్డం కూడా పెంచాను. డైరెక్టర్ గారు ఏం చెప్తే అది ఫాలో అయ్యాను.
-ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యే వరకు ఏ సినిమా చేయకూడదని నిర్ణయించుకున్నాను. కొన్ని అవకాశాలు వచ్చినప్పటికీ, ఈ సినిమా పూర్తి అయ్యే వరకు ఏదీ చేయనని చెప్పాను.
అసలు మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?
-ప్యారడైజ్ బిర్యానీ ఎంత అద్భుతంగా వుంటుందో సినిమా అంత అద్భుతంగా వుంటుంది. అంతకంటే అద్భుతంగా నా క్యారెక్టర్ ఉంటుంది. అది ఎలా ఉంటుంది అనేది మీరు సెప్టెంబర్ 24న చూస్తారు. (నవ్వుతూ)
-డైరెక్టర్ శ్రీకాంత్ గారు ప్రతి క్యారెక్టర్‌ని చాలా క్లారిటీతో డిజైన్ చేశారు. ఇందులో ప్రతి సీన్‌కి, క్యారెక్టర్‌కి ఇంపార్టెన్స్ ఉంటుంది. సినిమాలో ఎమోషన్స్, యాక్షన్ అద్భుతంగా వుంటాయి.
-'ఆయా షేర్', 'ఏష నాగుల కట్ట' రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఎక్కడ చూసినా 'యేషా నాగుల కట్ట', 'ఆయా షేర్' పాటలే వినిపిస్తున్నాయి.
నిర్మాత సుధాకర్ గారి గురించి ?
-ప్రొడ్యూసర్ గారు చాలా కంఫర్ట్‌గా చూసుకున్నారు. సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. వరల్డ్ బిల్డింగ్ చాలా అద్భుతంగా వుంటుంది.
-రెమ్యూనరేషన్ పరంగా కూడా చాలా హ్యాపీగా ఉన్నాను. ఇప్పటివరకు నేను చేసిన సినిమాలు అన్నిటికంటే ఇందులోనే ఎక్కువ రెమ్యూనరేషన్ అందుకున్నాను.
కొత్త సినిమాల గురించి?
-నాకు డిఫరెంట్ పాత్రలు చేయాలని ఉంది. త్వరలోనే ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్ ప్రకటన ఉంటుంది.
ఆల్ ది బెస్ట్ -థాంక్ యూ

## అత్యంత ఘనంగా "మిస్సింగ్ మేఘన" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ – సెప్టెంబర్ 18న థియేటర్స్ లో విడుదల

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
ఫస్ట్ కాపి మూవీస్, కేడిడకో బ్యానర్ పై పంచుమర్తి నరేష్ బాబు ప్రొడ్యూసర్ గా, వాచస్పతి దర్శకత్వంలో రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రలో గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులు ముందుకు వస్తున్న చిత్రం మిస్సింగ్ మేఘన. ఇటీవల ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ సెన్సేషనల్ డైరెక్టర్ వి. వి. వినాయక్ గారు, ఫస్ట్ సింగిల్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు గారి చేతుల మీదుగా జరిగింది. శామ్. కె. నాయుడు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన ఈ చిత్రానికి ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందించారు. సెప్టెంబర్ 18న థియేటర్స్ లో విడుదల కానున్న సందర్భంగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామోదర్ ప్రసాద్ గారు హాజరయ్యారు.
ఈ సందర్భంగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ... "నా స్నేహితుడు వాసు సినిమా వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. నరేష్ గారు నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకు నా స్నేహితుడు వాసు దర్శకత్వం చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ నెల 18న విడుదల కానున్న కానున్న ఈ సినిమా మంచి విజయం సాధించి అందరికీ మంచి పేరుప్రఖ్యాతులు తీసుకుని రావలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.
నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఫస్ట్ కాపీస్ బ్యానర్ ద్వారానే నేను పరిచయం కాబడ్డాను. నాకు గుర్తింపు ఇచ్చిన ఈ బ్యానర్ పై రానున్న మిస్సింగ్ మేఘన సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. మా తంత్ర సినిమాకు పని చేసిన వారు ఈ సినిమాకు పని చేశారు. సినిమాను 18న మిస్ అవ్వకుండా అందరూ చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.
సింగర్ సాకేత్ మాట్లాడుతూ... "సినిమాను సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి థాంక్స్. సినిమాలో పాటలతో విజువల్స్ కూడా చూసాను. పాటలు, సంగీతం, విజువల్స్ చాలా బావున్నాయి. సినిమాకు సపోర్ట్ చేస్తున్న పెద్ద వారికి థాంక్స్" అన్నారు.
నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన తేజ గారికి థాంక్స్. ఒక మంచి కుటుంబ కథను ఎంచుకుని దానిలో అన్ని జోనర్స్ ఇమర్చిన వాచస్పతి గారికి ధన్యవాదాలు. ఈ సినిమాను మంచి మలుపులతో సినిమాను తెరకు ఎక్కించారు. ప్రేక్షకులు అంతా 18వ తేదీన సినిమా చూసి ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.




సంగీత దర్శకుడు ఆర్ ఆర్ ధ్రువన్ మాట్లాడుతూ... "ఈ సినిమా గురించి నేను విన్నప్పుడు సినిమాకు సంగీతం అందించడం కొంచం కొత్తగా అనిపించింది. సినిమాకు మంచి పాటలు అందించాలని అనుకున్నాను. సినిమా కోసం దర్శకులు చాలా కష్టపడ్డారు. సినిమా చాలా ఇంట్రెస్ట్ గా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన వారితో కలిసి చేయడం చాలా సంతోషం. సినిమాకు బెక్కం వేణు గోపాల్ గారు సపోర్ట్ ఇచ్చారు. అలరాజు గారు మంచి పాటలు అందించారు. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.
బెక్కం వేణు గోపాల్ మాట్లాడుతూ... "ఈ సినిమా నరేష్ నిర్మించిన తరువాత నేను చూసాను. సినిమా చూసాక చాలా ఇంట్రెస్ట్ గా అనిపించింది. సినిమాకు సపోర్ట్ చేయాలని అనిపించింది. సెప్టెంబర్ 18న సినిమా విడుదల కాబోతుంది. సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. నరేష్ కు, వాచస్పతికు ఈ సినిమాతో మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను. సినిమాలో నటించిన అంకిత్, రామ్ కార్తీక్ అద్భుతంగా నటించారు. ధ్రువన్ సంగీతం బాగా అందించారు" అన్నారు.
**చిత్ర దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ...** "ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థాంక్స్. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం కథ. నాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన చిత్ర బృందం అందరికీ థాంక్స్. ఈ నెల 18న విడుదల కానున్న మిస్సింగ్ మేఘన సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఇప్పటికి సినిమాకు మంచి ప్రమోషన్స్ తో ముందుకు వెళ్తున్నాము" అన్నారు.
నటుడు రామ్ కార్తీక్ మాట్లాడుతూ... "నా తొలి చిత్రం నుండి నాకు సపోర్ట్ చేస్తున్న అందరికీ థాంక్స్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్ ప్రసాద్ గారితో చాలా పరిచయం ఉంది, చాలా ప్యాషన్ ఉన్న నిర్మాత ఆయన. ఈ సినిమాకు సంగీతం అందించిన ధ్రువన్ పాటలు వల్ల సినిమా ప్రేక్షకులకి బాగా వెళ్ళింది. పాటలు పాడిన గాయకులకు థాంక్స్. నేను గతంలో సినిమా చేయడం మిస్ అయిన అయిన అందితో కలిసి ఈ సినిమాలో పని చేయడం చాలా సంతోషం అనిపించింది. నాకు బెక్కం వేణు గోపాల్ గారు మంచి సపోర్ట్ చేస్తూ వచ్చారు. నా తోటి నటుడు అంకిత్ తో పని చేయడం బాగా అనిపించింది. అమ్ము అభిరామి తో ఇది నా రెండవ సినిమా. దర్శకులు ఈ సినిమాకు చాలా కష్టపడి పని చేశారు. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. 18న మిస్సింగ్ మేఘన సినిమాను అందరూ చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.
నటుడు అంకిత్ కొయ్య మాట్లాడుతూ... "సంవత్సరం తర్వాత మీడియా ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు థాంక్స్. నేను ఇక్కడ ఉండటానికి కారణం దర్శకుడు వాచస్పతి గారు, ఆయన ఈ సినిమా కోసం చాలా కష్టపడి పని చేశారు. సినిమాకు పని చేసిన బృందానికి, నిర్మాతలకు థాంక్స్. రామ్ కార్తీక్ తో పని చేయడం చాలా సంతోషం అనిపించింది. మీడియా తలుచుకుంటే ఏం చేయగలదో నా గత సినిమాలకు నేను చూసాను, ఈ సినిమాకు కూడా మీడియా మంచి సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను" అన్నారు.
ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ... "నేను ఈ సినిమాకు సపోర్ట్ చేయడానికి ముఖ్య కారణం రామ్ కార్తీక్. ఈ సినిమాకు పనిచేసిన వాళ్లు నాతో గతంలో పని చేశారు, వారు మంచి టాలెంట్ ఉన్న వ్యక్తులు. ఒక నిర్మాతకు కాన్ఫిడెన్స్ చాలా ముఖ్యం, సినిమా విడుదల తేది వరకు గట్టిగా నిలబడాలి. సినిమా అంటే డబ్బు కాదు, కొంత మంది జీవితం. ఎటువంటి కష్టం వచ్చినా సినిమా కోసం నిలబడాలి. చిన్న సినిమాలకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సెప్టెంబర్ 18న విడుదల కానున్న కంటెంట్ ఉన్న ఈ సినిమాకు మీడియా నుండి మంచి సపోర్ట్ వచ్చి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.
క్యాస్ట్ : రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య, గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు
టెక్నీకల్ టీం :
ప్రొడ్యూసర్: పంచుమర్తి నరేష్ బాబు, కో–ప్రొడ్యూసర్: దివెళా శ్రీనివాస్ రావ్బ్యానర్ నేమ్స్: ఫస్ట్ కాపి మూవీస్, కేడిడకో,
దర్శకత్వం:వాచస్పతికథ&స్క్రీన్‌ప్లే: వనరాజ్
సంభాషణలు: వెంకట్‌బద్దిగం
సంగీతం: ఆర్.ఆర్.ధృవన్
ఛాయాగ్రహణం: శామ్. కె. నాయుడు
ఎడిటింగ్:బసవకొరియోగ్రాఫర్:జేడీ, ఈశ్వర్ పెంట ఫైట్స్: రామకృష్ణ, స్టంట్ శంకర్‌లిరిక్స్: ఆర్.ఆర్. ధృవన్, అలరాజుపిఆర్వో: సోమిశెట్టి నాగేశ్వర రావ్ (SNR), తిరుమలశెట్టి వెంకటేష్

## గ్రామీణ నిరుద్యోగానికి పరిశ్రమలు--యువత అనుసంధానమే పరిష్కారం
## సెప్టెంబర్ 19న కోదాడలో మెగా జాబ్‌మేళా

**-300 కంపెనీలకు ఆహ్వానం.. 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు**
**-ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు**
**-ఆఫర్ లెటర్లు అందజేయనున్న పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**
**--మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**సూర్యాపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15:**
గ్రామీణ ప్రాంతాల్లోని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు, ప్రముఖ పారిశ్రామిక సంస్థలకు మధ్య బలమైన, నిరంతర అనుసంధానం ఏర్పడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ యువతలో ప్రతిభకు కొదవ లేకపోయినా, సంఘటిత రంగంలోని ఉద్యోగావకాశాలను అందుకునేందుకు సరైన వేదిక లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ అంతరాన్ని తొలగించేందుకు ప్రభుత్వం వ్యవస్థీకృత కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. సెప్టెంబర్ 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా ఏర్పాట్లపై మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంపెనీల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులైన యువతలో నిరుద్యోగం సమాజాన్ని వేధిస్తున్న అత్యంత తీవ్రమైన సమస్యల్లో ఒకటని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీతోపాటు వివిధ వృత్తి విద్యాకోర్సులు చదివించేందుకు తల్లిదండ్రులు తమ ఆర్థిక స్థోమతకు మించి ఖర్చు చేస్తున్నప్పటికీ, చదువు పూర్తయిన తరువాత పిల్లలకు తగిన ఉద్యోగాలు లభించక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, టీపీసీసీ అధ్యక్షుడిగా తన సుదీర్ఘ ప్రజాజీవితంలో ఇటువంటి తల్లిదండ్రులను అనేకమందిని కలిశానని గుర్తు చేశారు. గ్రామంలో చదివిన ఇంజినీరింగ్ లేదా వృత్తి విద్యా పట్టభద్రుడికి హైదరాబాద్‌లో నివసించే యువకుడితో సమానంగా ప్రముఖ కంపెనీలను సంప్రదించే అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుసుకోవడం, పేరొందిన సంస్థలను సంప్రదించడం, పదేపదే హైదరాబాద్‌కు ప్రయాణించడం, ఇంటర్వ్యూలకు హాజరుకావడం గ్రామీణ యువతకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. గ్రామీణ యువత ప్రముఖ కంపెనీల వద్దకు సులభంగా చేరుకోలేకపోతే, ఆ కంపెనీలనే గ్రామీణ యువత ముంగిటకు తీసుకురావాలి. అదే కోదాడ మెగా జాబ్‌మేళా ప్రధాన ఉద్దేశం అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, విద్యాసంస్థలు అందిస్తున్న అర్హతలు, యువతలో ఉన్న ప్రతిభ---ఈ మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే ఈ జాబ్‌మేళా అని తెలిపారు. ఒకే ప్రాంగణంలో అనేక సంస్థల ప్రతినిధులను కలిసి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం గ్రామీణ నిరుద్యోగులకు కల్పించనున్నట్లు చెప్పారు. అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఒక్కొక్కరికి ఐదు సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కోదాడ జాబ్‌మేళాకు సుమారు 300 కంపెనీలను ఆహ్వానించినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌తోపాటు వివిధ పారిశ్రామిక ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంస్థలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిశ్రమలను ఇందులో భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు.
అపోలో గ్రూప్, జీఎంఆర్, రాంకీ, మహీంద్రా అండ్ మహీంద్రాతోపాటు సిమెంట్, తయారీ, సేవలు, ఐటీ, ఫార్మా, నిర్మాణ, వ్యాపార రంగాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రతి పరిశ్రమ జాబ్‌మేళాలో పాల్గొనేలా పరిశ్రమల శాఖ అధికారులు వ్యక్తిగతంగా సంప్రదించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, పరిశ్రమల శాఖ, సింగరేణి సంస్థ సమన్వయంతో ఈ నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
జాబ్‌మేళా ద్వారా 3,500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు సాధ్యమైనంత వరకు జాబ్‌మేళా ప్రాంగణంలోనే ఆఫర్ లెటర్లు అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తారని వెల్లడించారు.
జాబ్‌మేళాపై ఇప్పటికే సుమారు లక్షన్నర మంది ఉద్యోగార్థులకు బల్క్ సందేశాలు పంపించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేస్తున్న క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్రికా ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్లు, సామాజిక మాధ్యమాల ద్వారా క్యూఆర్ కోడ్‌ను గ్రామస్థాయి వరకు చేరవేస్తున్నట్లు తెలిపారు.

**జాబ్ మేళా కు పకడ్బందీ ఏర్పాట్లు**
జాబ్‌మేళాకు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, పార్కింగ్‌కు సంబంధించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదికకు ఇరువైపులా సుమారు 200 మీటర్ల వరకు వాహనాల రాకపోకలను నియంత్రించి, అభ్యర్థులు సులభంగా నడిచి వెళ్లేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని సూచించారు. కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు రవాణా, వసతి, భోజన సదుపాయాల సమన్వయ బాధ్యతలను కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట ఆర్డీఓలకు అప్పగించినట్లు తెలిపారు. కోదాడ మెగా జాబ్‌మేళా కేవలం ఒక్కరోజు నిర్వహించే నియామక కార్యక్రమంగా మిగిలిపోకూడదని, గ్రామీణ ప్రతిభను విద్యాసంస్థలు, సంఘటిత పారిశ్రామిక రంగంతో అనుసంధానించే శాశ్వతమైన, ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయగల ఆదర్శ నమూనాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తరగతి గది నుంచి ఇంటర్వ్యూ గదికి, అక్కడి నుంచి ఉద్యోగ నియామక పత్రం వరకు యువత ప్రయాణాన్ని ఒకే వేదికపై సాకారం చేయడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ లతోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యాసంస్థలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## పార్టీలు మారి ప్రభుత్వాన్ని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా...

- 5లక్షల విద్యుత్ ప్రమాద పరిహార చెక్కు లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
పేదల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపార్టీలు మారి ప్రభుత్వాన్ని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అని పరోక్షంగా మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విమర్శించారు

జగిత్యాల నియోజకవర్గం తిప్పన్న పెట్ గ్రామానికి చెందిన చింతకుంట రాజా నర్సయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా భార్య లక్ష్మీకి మంజూరైన విద్యుత్ ప్రమాద చెక్కు 50వేలు,4లక్షల 50వేల బాండ్ ను,జగిత్యాల పట్టణ బుడిగజంగాల కాలని కి చెందిన సిరిగిరీ ఎల్లవ్వ విద్యుత్ షాక్ తో మరణించగా భర్త వెంకటయ్య కు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన 50వేలు చెక్కు,4లక్షల 50వేల బాండ్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ కౌన్సిలర్ తిరుమలయ్య, నాయకులు సమీండ్ల





శ్రీనివాస్ ,అడువల లక్ష్మణ్ బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్, ములసపు మహేష్, లైశెట్టి విజయ్, గోపి శ్రీనివాస్, కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,ఏడిఈ జవహర్ నాయక్,ఏఈ లు ప్రవీణ్, సుందర్,గట్టు రాజు, తొలిప్రేమ శ్రీనివాస్, మహేష్, నాయకులు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా



**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో వి వి సి గ్రూప్ (హైదరాబాద్) మరియు ఫ్లిప్ కార్ట్ కంపెనీ (మహబూబాబాద్) లో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు తేది: 17.09.2026 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వి వి సి గ్రూప్, హైదరాబాద్ లో ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ షో రూమ్ హోస్ట్, ఫ్లిప్ కార్ట్ మహబూబాబాద్ కంపెనీ లో డెలివరీ బాయ్స్ గా పనిచేయుటకు అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఐ.టి.ఐ, డిప్లమా, డిగ్రీ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అర్హత, ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్‌తో హాజరుకావాలని తేది.17.09.2026 న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం, రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ నందు హాజరు కావాల్సిందిగా అధికారి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ నూతన ఈఈ సురేష్..

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
ఇటీవల వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించిన ఈఈ సురేష్ కి శుభాకాంక్షలు తెలియజేసి, పాలకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్పందనతో వ్యవహరించి, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# మొలగవల్లి రైతులకు రీసెర్వేపై అవగాహన సదస్సు.




**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రిసర్వే కార్యక్రమం గురించి విఆర్ఓ ఈరన్న ఆధ్వర్యంలో మొలగవల్లి సచివాలయం దగ్గర తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బసవన్న గౌడ్, మండల సర్వేయర్ అరుణ జ్యోతి, తదితరుల సమక్షంలో భూమి రీ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొలగవల్లి రైతులు టిడిపి మండల కన్వీనర్ కటారి కొండ శ్రీనివాసులు, మోకా మల్లయ్య, కటారి కొండ వెంకటేశ్వర్లు, కురువ రామాంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ ఈరప్ప, పాటిల్ యాదవ్, డీలర్ ఆంజనయ్య, కొనకొండ్ల సోమన్న, సోమశేఖర్, తదితర రైతులు తమ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తెచ్చారు. ఆమె మాట్లాడుతూ రీ సర్వే సమయంలో రైతులు సర్వే అధికారులకు సహకరించాలి, ఎవరైనా అన్నదమ్ములు ఇంతవరకు విభాగాలు చేసుకోకపోతే విభాగపు దస్తావేజులు సిద్ధం చేసుకోండి, సర్వే అధికారులు అడిగిన సంబంధిత రికార్డులను అందించి మీ భూముల కొలతలను సరిచూసుకోవాలన్నారు. అన్నదమ్ములు తగాదాలు పెట్టుకుంటే అలాంటి భూములను సర్వే చేయకుండా పెండింగ్ లో ఉంచబడతాయన్నారు. అలాంటి భూములకు మేము బాధ్యులం కాదు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి మీరు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల పద్మనాయక వెలుమ మండలి లో ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రాధిక దంపతులు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
జగిత్యాల పద్మనాయక వెలమ సంక్షేమ మండలి వారి అధ్వర్యంలో వినాయక చతుర్థి కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రాధిక దంపతులు.

ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి కార్యవర్గ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు అలాగే జగిత్యాల పట్టణ శ్రీనగర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాధిక దంపతులు అలాగే కౌన్సిలర్ ప్రశాంత్ రావు లు పాల్గొన్నారు



# తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## సెప్టెంబర్ 17 ప్రాధాన్యతను భవిష్యత్ తరాలకు తెలియజేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్,**
సెప్టెంబర్ 15: తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పలువురు ప్రముఖులు డిమాండ్ చేశారు. అలయ్ బలాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బండారు విజయలక్ష్మి నేతృత్వంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ సీహెచ్. విద్యాసాగర్ రావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,
ఎమ్మెల్సీ లు కోదండ రామ్, అంజిరెడ్డి లు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రాష్ట్రాల్లో విలీనమైన ప్రాంతాల చారిత్రక సందర్భాలను అధికారికంగా నిర్వహిస్తున్న విధంగానే తెలంగాణలో కూడా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా కోరారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు: బండారు దత్తాత్రేయ ఈ సందర్భంగా



బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, దోపిడీ, హింసను ఆయన వివరించారు. కాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు ప్రజలపై సాగించిన దమనకాండ, హింస, నరమేధాన్ని ఆయన ప్రస్తావించారు. సుమారు 13 నెలల పాటు రజాకార్ల అరాచకంతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢమైన నాయకత్వంలో భారత సైనిక బలగాలు చేపట్టిన చర్యలతో నిజాం పాలనకు ముగింపు పలికి, తెలంగాణ ప్రాంతం భారత సమాఖ్యలో విలీనం అయిందని చెప్పారు. ఈ పరిణామంతో తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందారని పేర్కొన్నారు.

చరిత్రను మరచిపోకూడదు: విద్యాసాగర్ రావు

మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్. విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో బైరాన్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. రజాకార్ల దమనకాండకు బైరాన్‌పల్లి ఒక విషాద సాక్ష్యంగా నిలిచిందని, అక్కడ జరిగిన ఘటనలు తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను, త్యాగాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఇతర వక్తలు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరింత చేరువ చేయవచ్చన్నారు. తెలంగాణ విమోచనకు సంబంధించిన చారిత్రక ఆధారాలను సేకరించి, పరిశోధనలు ప్రోత్సహించి, పాఠ్యాంశాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా భావితరాలకు చరిత్రను పరిచయం చేయాలని సూచించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రేమ్‌సింగ్ రాథోడ్. బీఎస్ రాములు, పాశం యాదగిరి, పాదూరి కరుణ తదితర సామాజిక, రాజకీయ, చారిత్రక రంగాలకు చెందిన ప్రముఖులు, చరిత్రకారులు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, మేధావులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం 107వ ఎపిసోడ్‌లో ప్రకృతి వ్యవసాయ కిట్ల పంపిణీ

**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 15:**
రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం 107వ ఎపిసోడ్ మంగళవారం ప్రసారమైంది. ఈ ఎపిసోడ్‌లో భాగంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) పథకం కింద రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ & వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, (ఐఏఎస్)పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి
(ఐఏఎస్) పరిచయ వ్యాఖ్యలతో ప్రారంభించారు.
అనంతరం
పీజేటీఏయూ, వ్యవసాయ శాఖకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఎల్‌నినో ప్రభావం అంశంపై ఐఎండీ శాస్త్రవేత్త డా. శ్రావణి, భూగర్భ జల శాఖ సంయుక్త సంచాలకులు, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్ తదితరులు వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలమట్టాలు, నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై వివరించారు.

జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం రాజారాం తండాకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రకాష్ నాయక్ తన విజయగాథను రైతులతో పంచుకున్నారు. ఏడు రకాల వరి సన్న వంగడాల ప్రాముఖ్యతపై రాజేంద్రనగర్ వరి పరిశోధనా విభాగం ప్రధాన శాస్త్రవేత్త, డైరెక్టర్ డా. వై. చంద్రమోహన్ రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, (ఐఏఎస్) మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉందని, ఆరోగ్య స్పృహతో వినియోగదారులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు ప్రకాష్ నాయక్‌తో స్వయంగా సంభాషించి, ఆయన అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవాలని, ఆ స్ఫూర్తితో మరింతమంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతులకు జాతీయ ప్రకృతి





వ్యవసాయ మిషన్ కిట్లను అందజేశారు. పండించిన పంటను రైతులు నేరుగా వినియోగదారులకు విక్రయించినప్పుడే అధిక ఆదాయం పొందగలరని, ఇందుకోసం సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల కోసం ప్రత్యేకంగా 'టీజీ ఆర్గానిక్స్' యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్‌లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల పూర్తి వివరాలు పొందుపరచామని, సేంద్రియ ఉత్పత్తులు కోరుకునే వినియోగదారులు ఈ యాప్ ద్వారా సరైన సమాచారం పొంది నేరుగా కొనుగోలు చేయవచ్చని వివరించారు. దళారీ వ్యవస్థపై ఆధారపడకుండా రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్పీఐ )గా ఏర్పడి సొంతంగా మార్కెటింగ్ చేసుకున్నప్పుడే ఆదాయం పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ సంఘాల బలోపేతం కోసం ఈ నెలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులంతా కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సమావేశమై, వాటి బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం అమలు తీరు గురించి వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐఏఎస్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను ప్రోత్సహించేలా ఈ పథకం ద్వారా క్షేత్రస్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను ఏర్పాటు చేసి, గ్రామస్థాయిలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఫలితాల పత్రాలను అందజేస్తున్నామని, గ్రామస్థాయిలోనే బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసి ఘనజీవామృతం, బీజామృతం, జీవామృతం వంటి కషాయాల తయారీపై శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఏడు వరి సన్న రకాలు పండించిన రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి, క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఈ విత్తనాలు వేసిన రైతులు తమ కొనుగోలు వివరాలను సంబంధిత డీలర్ల వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, డీలర్ల వద్ద కొనుగోలు చేయకుండా సొంత విత్తనాలను వినియోగించిన రైతులు స్వీయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించి, వ్యవసాయ విస్తీర్ణాధికారి వద్ద ఆన్‌లైన్‌లో తమ సాగు వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

అలాగే, రైతులు తాము సాగు చేసిన వివిధ పంటల విస్తీర్ణ వివరాలను తమ పొలాల వద్దకు వచ్చే వ్యవసాయ వాలంటీర్లకు అందజేసి, డిజిటల్ క్రాప్ బుకింగ్ యాప్‌లో నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట వివరాలు నమోదైన అనంతరం రైతులకు మెసేజ్ రూపంలో నిర్ధారణ సమాచారం అందుతుందని, ఇందులో ఏమైనా తేడాలు ఉంటే 72 గంటల్లోపు వ్యవసాయ విస్తీర్ణాధికారిని కలిసి సరిచేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు.

అనంతరం రాజేంద్రనగర్‌లోని కూరగాయల పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. జె. శ్రీనివాస్, ఎల్‌నినో నేపథ్యంలో పండిస్తున్న కూరగాయల పంటల యాజమాన్యంపై రైతులకు సూచనలు అందించారు. కార్యక్రమం చివరిలో శాస్త్రవేత్తలు, అధికారులతో రైతులు నేరుగా ముఖాముఖి నిర్వహించి, తమ సందేహాలు, సూచనలు తెలియజేశారు.

# జగిత్యాల పట్టణంలో విభిన్న అవతారాల్లో వినాయకులు భక్తులను ఆకట్టుకుంటున్న గణనాథుడికీ ..

## -ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**త్రినెట్ న్యూస్, సెప్టెంబరు 15:**
జగిత్యాల పట్టణంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో గణనాథుడిని విభిన్న అవతారాల్లో... శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు అయ్యప్ప స్వామి అవతారంలో, ఇరుముడి ధరించిన రూపంలో కొలువుదీరిన..

కృష్ణనగర్‌లో టీమ్ కాళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడునరసింహస్వామి చేతిలో కొలువుదీరిన...

అరవింద్‌నగర్‌లో బాల గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు కాశీ విశ్వనాథుడి అవతారంలో, శివలింగంతో కూడిన ప్రత్యేక రూపంలో కొలువుదీరిన...

అదే అరవింద్‌నగర్‌లో శ్రీ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు శ్రీకాళహస్తి పాతాళ గణపతి రూపంలో ప్రత్యేక అలంకరణతో కొలువుదీరిన..

ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాలను



జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సందర్శించి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను



అభినందించారు. విభిన్న అవతారాల్లో గణనాథుడిని అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్న నిర్వాహకుల కృషిని ప్రశంసించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,సెప్టెంబర్,16, 2026

www.trinetnews.com

## కళాకారుల పెన్షన్‌కు కులంతో సంబంధం లేదు.తుల్లిబిల్లి అశోక్ బాబు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాకారులకు అందిస్తున్న పెన్షన్ పథకం ఒకే కులానికి మాత్రమే పరిమితమన్న అపోహలను తొలగించాలని రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు కోరారు. అర్హత ఉన్న ప్రతి కళాకారుడు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.డప్పులు వాయించే వారు, చర్మ కళలో నైపుణ్యం కలిగిన వారు వివిధ కులాల్లో ఉన్నప్పటికీ, కళాకారులుగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ పెన్షన్ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని అశోక్ బాబు తెలిపారు. ఈ పథకానికి కులంతో సంబంధం లేదని స్పష్టం చేశారు.పెన్షన్ పొందేందుకు తాను కళాకారుడినని పేర్కొంటూ స్వీయ ధ్రువీకరణ పత్రంతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన పత్రాలను సచివాలయంలో సిబ్బందికి సమర్పించాలని సూచించారు.

అర్హత కలిగిన ప్రతి కళాకారుడు అవసరమైన పత్రాలతో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నిబంధనల ప్రకారం కళాకారుల పెన్షన్ అందిస్తుందని తుల్లిబిల్లి అశోక్ బాబు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి ప్రతిష్ఠించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వినాయకుని కృపతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని,ప్రజలందరూసుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆమె, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతుల స్థానంలో మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ హిత గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి గణపతుల వినియోగం వల్ల నీటి వనరులు కాలుష్యం కాకుండా ప్రకృతి పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి గణపతి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలో స్వర్ణం సాధించిన అక్షితకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చింతకుంట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆకుల అక్షిత భారతదేశం తరఫున ఏషియన్ త్రోబాల్ పోటీలకు ఎంపికై అరుదైన ఘనత సాధించింది. గత నెలలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో నిర్వహించిన జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున పాల్గొన్న ఆకుల అక్షిత అత్యుత్తమపరచి జట్టుకు బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. జాతీయ స్థాయిలో ఆమె చూపిన అత్యుత్తమ ప్రదర్శనను గుర్తించిన ఎంపిక కమిటీ అక్షితను భారత జట్టుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో చింతపల్లి మండల చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన ఆకుల జగతయ్య-సంతోషల కుమార్తె ఆకుల అక్షిత యాదవ్. పారా స్పోర్ట్స్ అసోకేషన్ ఆఫ్ తెలంగాణ నుండి ఇంటర్నేషనల్ కి ఎంపిక అయింది. అందుకు దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఘనంగా సన్మానం చేసారు. నవంబర్ 19 నుండి 23 వరకు జరుగుతున శ్రీలంక లో పారా త్రోబాల్ ఆడునుందని నిరుపేద కుటుంబానికి చెందిన అక్షితకు అన్నివిధాలుగా సహాయ సహకారలు అందచేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందడం ఎంతో గర్వకారణమని ఆమెను



కొనియాడారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ పోటీల్లో కూడా ఆకుల అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి పథకం తీసుకురావాలని ఆకాంక్షించారు.చిన్న వయసులోని అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న అక్షిత చాకలిశేరిపల్లి ప్రాంతానికి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు జటావత్ హరి నాయక్, ప్రశాంత పూరి తండా గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్, చాకలిసేరిపల్లి మాజీ సర్పంచ్ కేశగోని జంగయ్య, కురుమేడు మాజీ సర్పంచ్ గౌని జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు వైభవంగా మండల పూజలు







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

పుంగనూరు మండలం బండ్లపల్లి గ్రామంలోని శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో మంగళవారం మండల పూజలను వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో కలశస్థాపన చేసి పసుపు, కుంకుమ, వేపాకు జలాలతో అమ్మవారికి విశేష అభిషేకం చేశారు. అనంతరం చౌడేశ్వరి దేవి కవచం మంత్రంతో అర్చకులు బాలసుబ్రహ్మణ్యం దీక్షితులు, రాము దీక్షితులు అమ్మవారికి 11 సార్లు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలు, వేపాకు, గాజులతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మండల పూజల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయానికి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అగస్తి రెడ్డి, సుబ్బిరెడ్డి, నాగరాజు రెడ్డి, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి,వినాయకులనుప్రతిష్ఠించడం మట్టి వినాయకుల ప్రతిష్ఠాపనతో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత, -అక్టోబర్ నెలలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల పర్యటణ ఉందని తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ హాజరై స్వామివారికిప్రత్యేకపూజలునిర్వహించారు.కౌన్సిలర్లు, పురపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టిలో పుట్టిన గణపతి తిరిగి మట్టిలోనే కలిసేలా మట్టి విగ్రహాలను ఉపయోగించడంద్వారాపర్యావరణాన్నికాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజలందరూ పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి వినాయక చవితిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ నియంత్రణ లో ప్రజలు భాగస్వామ్యం కలవాలని కోరారు.కొందరు కావాలని అభివృద్ధి కి అడ్డం పడుతున్నారు అని,విఘ్నేశ్వర స్వామి కృప తో అభివృద్ధి కి అడ్డం పడకుండా పనులు జరగాలని ఆకాంక్షించారు.

వచ్చే నెలలో ముఖ్యమంత్రి పర్యటన జగిత్యాల లో ఉన్నందున జగిత్యాల అభివృద్ధి కి మరిన్ని నిధులు



మంజూరు కు కృషి చేస్తామని అన్నారు.ప్రజల సహకారం తో యావర్ రోడ్డు వెడల్పు కు కృషి చేస్తామని అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడం తన ప్రధాన బాధ్యతగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జగిత్యాల నియోజకవర్గానికి రూ.62.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని, వాటితో పట్టణంలో గల్లీగల్లీలో అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ, శానిటేషన్ మెరుగుదలవంటికార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపు, రైతు బజార్ అభివృద్ధి వంటి పనులు ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి,పండుగనుభక్తిశ్రద్ధలతో ,శాంతియుతంగా,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను భక్తితో పాటు పర్యావరణ బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. విగ్రహాల ఆగమనం నుంచి నిమజ్జనం వరకు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి, వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూరు మండల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

తొర్రూరు మండలంలోని గ్రామాల వారీగా అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.





ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే , సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

తొర్రూరు మండలాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ఎంతో కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులకు సూచిస్తూ, ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా ప్రతి ఉద్యాన పంటను నమోదు చేసుకోవాలి జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్ను



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

స్వయం సహాయక సంఘాల ద్వారా “పంట మార్పిడి“ చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలని, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే అన్ని రకాల కూరగాయల సాగు చేయాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్నలి అన్నారు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఆదేశాల ప్రకారం మిషన్ వైవిధ్యం కార్యక్రమం ద్వారా పంట మార్పిడి ప్రోత్సాహం: మన జిల్లా డిమాండ్ ప్రకారం పదివేల ఎకరాలలో కూరగాయలు సాగు చేయాల్సి వుందని కానీ సాగు రెండు వేల ఎకరాలలో సాగు అవుతుంది. సాగు పెంచాలి ఆర్థికంగా ఎదగాలి. కూరగాయల సాగుతో లక్షల రూపాయల ఆదాయం గ్రామీణ యువతకు మరియు స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి ప్రభుత్వం ద్వారా పలు రాయితీలను పొందాలని అన్నారు.

మంగళవారం కురవి మండలంలోని నేరెడ గ్రామం కూరగాయల పందిరి సాగు, మల్చింగ్ క్షేత్ర సందర్శన. టమోటా, వంగ, బెండ, బీర, సొర, కాకర, పచ్చి మిరప, గోరు చిక్కుడు, ఆకు కూరలు, బీట్ రూట్, క్యారెట్, ముల్లంగి, క్యాబేజీ, కాలీఫ్లవర్, కంద, చేమ, దొండ, పొట్ల, ఉల్లి, పసుపు, తదితర నిత్యం వాడే కూరగాయలకు మార్కెట్ డిమాండ్ ఉన్నది. సంవత్సరానికి 3 నుండి 4 పంటలు తీసుకుని, ఎకరానికి రెండు లక్షల పైగా ఆదాయం పొందవచ్చు అని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. సాఫ్ట్వేర్ ఉద్యోగి వలె ప్రతి నెల ఆదాయం వచ్చునని అన్నారు.

వరి, మొక్కజొన్న, ప్రత్తి, మిరప సాగు విస్తీర్ణం తగ్గించి ఈ కూరగాయల పంటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలిపినారు. రైతులకు పలు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపినారు. క్యాన్సర్ నివారణకు ముఖ్యమైనవి అన్ని రకాల కూరగాయలను ప్రకృతి సేద్యంతో సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రైతులు భూక్య శాలి, కోటేష్, చందు, రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సీఈఓ డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఉద్యాన పంటలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గణనాథుని విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న -రమావత్ రవీంద్ర కుమార్ నాయక్-కేతావత్ భీల్యా నాయక్-నేనావత్ కిషన్ నాయక్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15

దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా కొండమల్లెపల్లి మండల కేంద్రం నుండి వినాయక విగ్రహాలను పంపిణీ చెసిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే వినాయక చవితి పండుగ మహోత్సవాలకు ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం శుభ పరిణామం అని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.



# గిరిజనులకు రిజర్వేషన్ 6 నుండి 10 శాతం పెంచిన ఘనత కేసీఆర్దే..
## సెప్టెంబర్ 17 న ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపు..

**రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు రాష్ట్ర బి.ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపణ**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి..
విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
తెలంగాణ ఉద్యమ నేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం రిజర్వేషన్ 6 నుండి 10 శాతం పెంచారు.. రిజర్వేషన్ పెంపు పై సెప్టెంబర్ 17 న కే టీ ఆర్ ఆదేశాల మేరకు ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు జరుగుతున్నాయి..పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేయాలి అని జీవన్ రెడ్డి అన్నారు.
భారత దేశానికి 1947 స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17 న స్వాతంత్ర్యం వచ్చింది.కెసిఆర్ గిరిజనులు హక్కుల రక్షణ తోపాటు, స్వయం పాలన కోసం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారు.50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదనే ఇంద్ర సహాని కేసు ఉన్నప్పటికీ, గిరిజనుల



జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచి, న్యాయపరమైన చిక్కులు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం నివేదిక పంపారు.
గిరిజనుల రిజర్వేషన్ పెంపు ను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా నాన్చడంతో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ధైర్యముగా రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు ఉద్యమించారని, గిరిజనుల హక్కుల రక్షణ కోసం, కెసిఆర్ గిరిజనులకు 10 శాతానికి పెంచారు.కేసీఆర్ పెంచిన రిజర్వేషన్తో గిరిజనులు రాష్ట్రంలో ఏటా వైద్య రంగంలో 440 మంది డాక్టర్లు సీట్లు పొందుతున్నారు.
ప్రస్తుతం ఆంధ్రా రాష్ట్రంలో కేవలం 6 శాతం మాత్రమే ఉంది. కేసీఆర్ గిరిజనుల కోసం రిజర్వేషన్ 6 శాతం నుండి 10 శాతానికి పెంచారు.కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయిన గిరిజను లకు హక్కులుకల్పించేందుకు కేసీఆర్ రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచారనీ గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు పోలీస్ స్టేషన్ లో కూడా రక్షణ కరువైంది.
నేరంతో సంబంధం లేకపోయిన అరెస్టు చేయడం..సీ సీ కెమెరాలు ఉండ గా కాంగ్రెస్ గుండాలు పోలీసు విచారణ గదిలోకి వెళ్ళి దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం..
రాష్ట్రంలో దాడులు రేవంత్ రెడ్డి స్క్రీన్ ప్లే, డైరెక్షన్ లో నడుస్తున్నాయి.కేటీఆర్ పిఆర్ఓను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో దాడిచేయడం..పరోక్షంగా కేటీఆర్ పై కుట్ర పూరిత దాడి యే నని అన్నారు. దాడి చేసిన గుండాల పై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 న ప్రతి తండా, గూడెంలలో క్షీరాభిషేకం చేయాలని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం 6 నుండి 10 శాతం రిజర్వేషన్ పెంచారు.
జీవన ప్రమాణలు పెందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి నీ అధికారికంగానిర్వహించారు.గిరిజనులసమస్యలు పరిష్కరించేందుకు తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారు.కెసిఆర్ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు.
గిరిజనుల హక్కులు కాలరాస్తూ బడ్జెట్ కాగితాలకే పరిమితం చేస్తున్నారు.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గుండా రాజకీయం చేస్తున్నారు.
రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజుకు దగ్గరలోనే ఉన్నాయి.
సమావేశంలో వేంకటేశ్వర రావు,కొల్ముల రమణ, దేవేందర్ నాయక్, వొల్లం మల్లేశం, బర్కాం మల్లేశం, జున్ను రాజేందర్, తేలు రాజు, చందా రాధ కిషన్, సాయి, లచ్చవ్వ, మల్లేశ్వరి, సర్పంచ్ పొనగంటి మహేష్, శీలం సురేందర్, కళ్లేపల్లి దుర్గయ్య , ఆనంద్ రావు , తోట హరీష్ , చంద సాయి , అబ్దుల్ బారి, ప్రవీణ్, ప్రణయ్, నందు నాయక్, గుండా మధు, ధర్మయ్య బానోవత్ వసంత్ బానోవత్ తిరుపతి,హరి పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా ప్రకటించాలి

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి**
**లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సీపీఐదే**
**చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య**
**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్,ఎం.డి ఫయాజ్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్,ఎం.డి ఫయాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు.
తెలంగాణలో భూస్వామ్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐ పార్టీ కి ఉందన్నారు. వేలాది మంది రైతులు, కార్మికులు, ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. నిజమైన చరిత్రను ప్రజలకు,



ముఖ్యంగా యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ నిజాం నవాబు నిరంకుశ పాలనకు దేశముక్ లు భూస్వాములు ఈ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టి చాకిరి బానిసత్వం కొనసాగిస్తూ మహిళలపై అత్యాచారాలు చేస్తూ దమన కాండా నిర్వహించారు. దీనికి వ్యతిరేకంగా ఆనాడు దొడ్డి కొమరయ్య, మోహిం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, నాయకత్వాన ఆనాడు చాకలి ఐలమ్మ ,మల్లు స్వరాజ్యం ,చంద్ర రాజేశ్వర్ రావు ఇలా అనేకమంది నాయకత్వంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాహితులై నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి సుమారు 4500 మంది ప్రాణత్యాగం చేశారని సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోయారని , 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విలీనం జరిగిందని , కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుమారు 10 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని, దేశంలోనే పెద్ద పోరాటం తెలంగాణ సాయుధ



పోరాటమేనని దీనిని పాఠ్యాంశాలలో చేర్చాలని భవిష్యత్ తరాలకు అందించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమానత్వం కోసం జరిగిందన్నారు. కానీ కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మత రాజకీయం సృష్టిస్తున్నారని ఇది సరైన విధానం కాదని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గుర్తించి సెప్టెంబర్ 17న విలీన దినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పులిజాల పరశురాములు, గడ్డం శ్రీనివాసులు, ప్రేమ్ కుమార్, సంతోష్, మండల నాయకులు దేశం సైదులు, అమీర్, శివ, మహేష్, పరశు రాం గౌడ్, వెంకటయ్య, నాగరాజు, అంజి నాయక్, బాలయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు,

# నిర్మల్ కొయ్య బొమ్మల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**పొనికి చెట్ల పెంపకానికి ప్రోత్సాహం.. పుష్కరాల్లో విక్రయాలు, ప్రదర్శనకు స్టాళ్లుజిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
నిర్మల్ కొయ్య బొమ్మల కళను పరిరక్షిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.మంగళవారం నిర్మల్ పట్టణంలోని కొయ్య బొమ్మల ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొయ్య బొమ్మల చరిత్ర, తయారీ విధానం, మార్కెటింగ్, కళాకారుల పరిస్థితి, పొనికి కర్ర లభ్యత తదితర అంశాలపై నిర్వాహకులనుఅడిగి వివరాలు



తెలుసుకున్నారు. నిర్మల్ కొయ్య బొమ్మలకు దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కళ ద్వారా నిర్మల్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ కళను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బొమ్మల తయారీకి ప్రధానంగా ఉపయోగించే పొనికి చెట్ల పెంపకానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను నిర్మల్ కొయ్య బొమ్మల మార్కెటింగ్‌కు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



బాసరలోరానున్నగోదావరిపుష్కరాల సందర్భంగా కొయ్య బొమ్మల ప్రదర్శన, విక్రయాల కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొయ్య బొమ్మల కళ అభివృద్ధి, కళాకారులకు మరింత ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ పరిశీలనలో డీపీవో శ్రీనివాస్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ రాజు, అధికారులు, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇంటి గణపతుల సామూహిక నిమజ్జనం
## - బ్యాండ్ భజంతీలతో కోలాహలంగా గద్దెన్న వాగు వైపు ఊరేగింపు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
భైంసా పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇంటి గణపతుల సామూహిక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్య వైశ్య కులస్తులు తమ ఇండ్లలో ప్రతిష్ఠించుకున్న వినాయక విగ్రహాలను ఒకే చోటికి చేర్చి, బ్యాండ్ మేళం, భజంతీలతో, డప్పు చప్పుళ్లతో, “గణపతి బప్పా మోరియా“ నినాదాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో గద్దెన్న వాగు వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.
వినాయక చవితి ఇంట్లో పూజలు అందుకున్న గణనాథులను ఈ రోజు భక్తులు కన్నీటి వీడ్కోలు పలికి గద్దెన్న వాగులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్య వైశ్య సంఘం పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
ఈ సామూహిక నిమజ్జన కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
అనంతరం భక్తులకు ప్రసాదంగా అల్పాహారం, ప్రసాదాలు



పంపిణీ చేశారు..

# లట్టుపల్లిలో లైసెన్సు లేని కల్తీ కల్లు డిపో పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల దాడులు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామ శివారు లో లైసెన్స్ లేని కల్లు డిపో పై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహిం చారు. అక్రమశీ గా కల్తీ కల్లు తయారుచేసి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్ ఆదేశాలతో ఏ ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 1000 లీటర్ల కల్లును ధ్వంసం చేశారు. రవాణాకు ఉపయోగించిన బైకును సీజ్ చేసి కల్లు తయారీకి ఉపయోగించే4.5 కిలోల ముడీ పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్ కు పంపించారు. ల్యాబ్ నుంచి వచ్చిన రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు అన్నారు. ఏ వన్ అంకిల రామలింగంలో అరెస్ట్ చేయగా మరో వ్యక్తి రాజు గౌడ్ పరారీలో ఉన్నాడు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ ఎస్ ఐ కృష్ణ కానిస్టేబుల్ రియాజ్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు
.

# విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పాలి:
## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.









ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు నేర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ముధోల్ కేజీబీవీను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బందికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అన్ని పూటల మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని తరగతులకు సంబంధించిన సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల బోర్డు పరీక్షలకు ఇప్పటినుంచే ప్రణాళిక ప్రకారం వారిని సిద్ధం చేయాలన్నారు.
పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, రోజువారిగా అందిస్తున్న భోజనం, వసతి, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గణితం సబ్జెక్టుకు సంబంధించి పలు లెక్కలను బోర్డుపై విద్యార్థులతో చేయించి, లెక్కలు చేసిన విద్యార్థులను అభినందించి, పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. ఏ సబ్జెక్టులో అయినా ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.
సమీపంలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న పాఠశాల భవంతిని కలెక్టర్ పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి భవనాన్ని వినియోగానికి తేవాలని తెలిపారు.
ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో లవ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో 20 పాల కేంద్రాలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు,
## నామమాత్ర తనిఖీలు అని ప్రజల ఆరోపణ-?

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:
జగిత్యాల పట్టణం లో 20 పాల కేంద్రాలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో పాల నాణ్యతను పరిశీలించేందుకు శాంపిల్లను సేకరించిన జగిత్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష.నాణ్యతలో లోపం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష తెలిపారు ఇదిలా ఉండగా పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నట్టు కూడా ఎవరికి తెలియదు జగిత్యాల పట్టణంలో అన్ని కల్తీ చేయడం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు హోటల్లు బేకరీలు రోడ్డుపై పెట్టే హోటల్లు నాణ్యత లోపంతొ కల్తీ నూనెతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ తప్పనిసరి వారానికోసారి హోటల్ లో బేకరీలు తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు



# విశ్వమును ఎవరు సృష్టించారు? ప్రళయం అనగా నేమి?

ఔను ఈ విశ్వాన్ని ఎవరు సృజించారు.? ఈ విశ్వాన్ని సృజించక పూర్వం ఏముండేది? ఏదైనా పదార్థం ఉన్నదా లేదా? సృష్టికి పూర్వం ఎలా ఉండేదో చూసిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా? ఎవరు చూసి ఉంటారు?
ఆ విషయం మనకు ఇప్పుడు ఎవరు చెబుతారు? ఈ భూమి, ఆకాశం, సూర్యుడు, చంద్రుడు ఏమీ లేకపోతే అప్పుడెలా ఉండేది?
సృష్టిని గురించి, సృష్టించిన భగవంతుని గురించి తెలుసుకునే వారికి ఎవరికైనా ఈ విధమైన ప్రశ్నలు సందేహాలు కలుగుతాయి. ఈ సందేహాలు సామాన్యులకు కలగటం కాదు. వేదాలను దర్శించిన ఋషులకే కలిగినాయి.
ఈ ప్రశ్నలకు సమాధానాలు ఎక్కడ దొరుకుతాయి. అన్నింటికంటే ప్రాచీనమైనవి, భారతీయమైన సనాతన ధర్మాన్ని బోధించే గ్రంథాలు వేదాలు. ఈ ప్రశ్నలకు సమాధానాల కోసం వేదాలనే సంప్రదించాలి.
వేదాలను పరిశీలించగలిగితే, సృష్టిని గురించి ఇప్పుడు మనకు కలిగిన ప్రశ్నలే వేదకాలంనాటి ఋషులకు కలిగినాయని తెలుస్తుంది.
ఇయం విసృష్టిః యత ఆ బభూవ? కుత ఆజాతా?
(ఈ సృష్టి ఎవరి వలన వచ్చింది? ఎక్కడ నుండి వచ్చింది?)
కో దదర్శ? (ఎవరు చూశారు?) కో అద్దా వేత్తి? (ఎవరికి ఆ విషయం తెలుసు?)
క ఇహ ప్రవోచత్? (ఇప్పుడు మనకు ఎవరు చెబుతారు?)

**నాసదీయ సూక్తము ఋ 10.129**

ఇవే ప్రశ్నలు వేద ఋషులు తాము దర్శించిన మంత్రాలలో వేశారు.
వేదంలోనే ఉన్న ఈ ప్రశ్నలకి సమాధానాలు వేదంలోనే వెతకాలి. అలా పరిశీలిస్తే ఋగ్వేదంలో పదవ మండలంలో 81 మరియు 82 సూక్తాలలో ఉన్న 7o7 = 14 మంత్రాలలో చక్కగా వివరించబడింది.
ఇప్పుడు మనం చూస్తున్న ఈ సృష్టి అంతా ఏదో ఒక నాటికి, అన్ని శక్తులు ఉడిగిపోయి, నశించిపోతుంది. దానిని మనం ప్రళయం అంటాం. ఒక వస్తువు వేరొక వస్తువులో కలిసిపోతే అది లయమైపోవడం. ప్రపంచమంతా లేకుండా అదృశ్యమైపోతుంది. ఎవరు సృష్టించారో వారే సర్వ జగత్తును తనలో లయము చేసుకుంటారు. అలా జరిగే గొప్ప లయమును ప్రళయం (ప్రకృష్టమైన లయము) అంటారు.
యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ ప్రయంత్యభిసంవిశంతి
అనే తైత్తిరీయ ఉపనిషత్తు లోని మంత్రాన్ని పోతన మహాకవి పద్యంలో అద్భుతంగా అనువదించారు భాగవతంలో ఎవ్వనిచే జనించు? జగమెవ్వని లోపల నుండు లీనమై? ఎవ్వనియందు డిందు? పరమేశ్వరుడెవ్వడు? మూల కారణం బెవ్వడనాది మధ్యలయుడెవ్వడు? సర్వము తానయైన వాడెవ్వడు?... అంటూ పోతన ప్రశ్నించాడు.
ఈ జగత్తు పుట్టకముందు పరమాత్మ సృష్టికర్తలోనే లీనమై ఉంటుంది. ఎవ్వనియందు డిందు? తిరిగి సృష్టికర్తలోనికే ప్రళయమై పరమాత్మ గర్భంలో సూక్ష్మ రూపంలో అణగి ఉంటుంది. అనగా ఈ సృష్టి ఏర్పడక పూర్వము ఆయనలోనే లీనమై (కలిసి) ఉంటుంది. ఆయన సృష్టించిన ఈ జగత్తు ప్రళయకాలంలో తిరిగి ఆయనలోనికే వెళ్లి, ఆయన గర్భంలో సూక్ష్మ రూపంలో అణగి(డిందు) ఉంటుంది.
పునః సృష్టి జరిగే వరకూ సృష్టికర్త విశ్వకర్మ హిరణ్యగర్భంలోని జలంలో బీజరూపంలో తేలియాడుతూ ఉంటుంది.
ఋగ్వేదం 10వ మండలం 81 సూక్తంలో మొదటి మంత్రం విశ్వసృష్టిని గురించి ఇలా చెప్పింది.
"య ఇమా విశ్వా భువనాని జుహ్వత్ ఋషిర్హోతా న్యసీదత్ పితానః స ఆశిషా ద్రవిణమిచ్ఛమానః ప్రథమచ్ఛదవరాన్ ఆవివేశ"
ఇది త్రిష్టుప్ ఛందంలో ఉన్న మంత్రం. ఇది ఋక్. అనగా స్తుతి. ఋగ్వేదంలో ఉన్న మంత్రాలను ఋక్కులు అంటారు. వేదాలు, పురాణాలు, శాస్త్రాలు, కావ్యాలు. ఇవి కాల క్రమంలో ఒకదాని తర్వాత ఒకటిగా వచ్చిన గ్రంథాలు. సనాతన ధర్మాన్ని బోధించే వేదాలు అత్యంత ప్రాచీనములు. ఒక వైదిక విషయం ఈ గ్రంథాల్లో ఒక్కొక్క దానిలో ఒక్కో విధంగా ఉన్నప్పుడు వేదంలో చెప్పినదానినే ప్రమాణంగా తీసుకోవాలన్నది శాస్త్ర నియమము.
"శ్రుతి స్మృతి విరోధే తు శ్రుతిరేవ గరీయసీ". వేదంలో ఉన్నదే ప్రమాణం. అదే సత్యం.
ఎవరైతే ప్రళయ కాలంలో, ఒక ఋషి హోమంలో హవిస్సులను వేసినట్లుగా ఈ జగత్తును, విశ్వ సంహార హోమంలో హవిస్సు వలె
లయం చేసుకొన్నాడో, అనగా విశ్వమును తనలో లీనం చేసుకున్నాడో, ఆతడే మరల ఈ జగత్తును సృజించి మనకందరకు తండ్రి అయినాడు. అతడే అందరి హృదయాలలోను ఉన్నాడు. ఆతడే విశ్వమంతా వ్యాపించి ఉన్నాడు.

**అతని నేపేరుతో పిలవాలి?**

పై మంత్రాలను దర్శించిన భౌవన విశ్వకర్మ ఋషికి కొన్ని సందేహాలు దర్శనమైనాయి.
కిం స్విత్ ఆసీత్ అధిష్ఠానం? ఆ పరమాత్మకు ఆధారపీఠం ఏది? దేని మీద కూర్చొని ఉన్నాడు.
ఆరంభణం కథమత్? స్విత్? ఏ వస్తువు ఆధారంగా ఈ విశ్వ నిర్మాణం ప్రారంభించాడు? అని ప్రశ్నలు వేస్తూ "యతో భూమిం జనయన్ విశ్వకర్మా?" విశ్వకర్మ దేని నుండి ఈ భూమిని పుట్టించాడు? అంటూ దర్శనమైన ప్రశ్నలలోనే "ఈ జగత్తును లయం చేసుకొని, తిరిగి సృష్టించినవాడు విశ్వకర్మ" అనిసృష్టికర్తను విశ్వకర్మ అనే పేరుతో వ్యవహరించాలని ఋగ్వేదం ఈ మంత్రంలో ఉపదేశించి, ఆదేశించింది. వేద మంత్రములు ప్రభు సమ్మితములని ఆర్యోక్తి.
విశ్వకర్మ ఎలా సృష్టించాడు? అనే ప్రశ్నకు "విద్యాం ఔర్ణోత్ మహినా విశ్వచక్షాః" అని సమాధానం దర్శనమైంది.
ఆ విశ్వ చక్షువు , ఆ సర్వ ద్రష్ట , స్వర్గాది లోకాలను ,అంతరిక్షాన్ని , భూమిని తన మహిమతోనే సృజించాడు. ఆ విశ్వకర్మనే "విశ్వచక్షువు" అనే మరో అద్భుతమైన పేరుతో పిలిచింది వేదం.
విశ్వమంతా ఆయన కనుసన్నల్లోనే ఉంటుంది. అనగా ఈ విశ్వంలో జరిగేవి, జరగబోయేవి, జరుగుతున్నవి అన్నీ విశ్వకర్మ మనస్సంకల్పం తోనే జరుగుతాయి.

**విశ్వము - కర్మ**

మనం చేసే పని కర్మ. కర్మ లేకుండా ప్రాణి లేదు. విశ్వము కర్మోద్భవము. కర్మ అనేది మహత్తరమైనది. ఈ




విశ్వము యొక్క నిర్మాణం కూడా ఒక కర్మ. విశ్వ నిర్మాణము, దాని పాలనము, ప్రళయ కాలంలో లయము చేసు కోవడం, అంతర్ధానము చేయడం, మరల అనుగ్రహించడం అనేవి పంచకర్మలు (సృష్టి, స్థితి, లయ, తిరోధానము, అనుగ్రహములు) ఇవన్నీ సృష్టికర్త యొక్క మహత్ పూర్వకమైన కర్మలు. కర్మ లేకుండా విశ్వం లేదు. విశ్వము - కర్మ ఈ రెండు పదాలు పరస్పరాశ్రయములు.
విశ్వ - కర్మ ఈ రెండు పదాల కలయికతో ఏర్పడినదే విశ్వకర్మ అన్న సమాసపదం. సంస్కృతంలో దీన్ని బహువ్రీహి సమాసము అంటారు. విశ్వము యొక్క సృష్టి, స్థితి, లయాది కర్మలు చేయువాడు ఎవరో అతడు విశ్వకర్మ. విశ్వము దానియొక్క సృష్టి స్థితి లయాది కర్మలు ఎవరివో అతడు విశ్వకర్మ.
విశ్వకర్మ అనగా "సర్వస్య కర్తా" అని యాస్కాచార్యులవారు వేదంలోని పదాలకు అర్థాలను చెబుతూ వ్రాసిన నిరుక్తము అనే నిఘంటువులో వివరించారు.
"యత్ ఇదం కించిత్ భూతం భవిష్యమాణం క్రియమాణంచ సర్వస్య కర్తా." అనగా జరిగిపోయిన సమస్త సృష్టి నిర్మాణ కర్మకు జరుగబోయేది, జరుగుతున్నది అయినా సర్వ జగత్తు యొక్క సర్వకర్మలకు సంకల్ప కర్త విశ్వకర్మ. విశ్వంలో జరిగే సమస్త కర్మలకు కారకుడు విశ్వకర్మ.
"సృష్టి స్థితి లయాదీని సర్వాణి కర్మాణి యస్యః సః విశ్వకర్మా"... అని సాయణాచార్యుల వారి భాష్యం.
"విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖో విశ్వతో హస్త ఉత విశ్వతస్పాత్..."
అని ప్రారంభమైన మూడవ మంత్రంలో ఆయన ముఖాలు అనంతము, ఆయన బాహువులు అనంతం, ఆయన పాదాలుఅనంతం, లీలామాత్రమైన పాదాలతో భూమిని, హస్తాలతో ఊర్ధ్వ లోకాలను సృజించి చైతన్యపరచాడు అని ఆయన మహిమ స్తుతించ బడినది అనగా ఆయన సర్వవ్యాపి సర్వాంతర్యామి.

**వాచస్పతిః, విశ్వశంభుః**

వాచస్పతిం విశ్వకర్మాణమూతయే మనో జువం వాజే అద్యాహువేమ...
81 వ సూక్తం ఏడవ మంత్రంలో విశ్వకర్మ పరమాత్మ ను వాక్కునకు అధిపతియైన వాచస్పతి అని, విశ్వానికి సుఖశాంతులను ప్రసాదించే విశ్వశంభువు(విశ్వశంభుడు)అని కూడ వేదం ప్రస్తుతించింది.

**హిరణ్యగర్భుడు అనగా విశ్వకర్మ పరమాత్మయే**

"హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్ స దాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ" ఋ. 10.121.1
సృష్టికి పూర్వము ప్రజాపతి, హిరణ్యగర్భుడు నైన ఏకైక పరమాత్మ విశ్వకర్మ అద్వితీయుడై తానొక్కడే ఉన్నాడు. సర్వభూతములకు కర్త, అధిపతి అయిన హిరణ్యగర్భుడు మాత్రమే ఉన్నాడు. భూలోక స్వర్గలోకాదులను సృజించి ఇచ్చిన, ఆ పరమాత్మకు హవిస్సులను సమర్పించెదము.
హిరణ్యగర్భుడు అనగా అర్థం ఏమిటి ?
ఈ సృష్టి విశ్వకర్మ లో లయమైపోయినప్పుడు సర్వ జగత్తు ఆయన గర్భమందలి జలములో లీలామాత్రముగా బీజరూపమైన అండముగా తేలియాడుతుంది. అదియే హిరణ్యము. సృష్టి విజ్ఞానము. గొప్ప తేజో భరితము. సృష్టి రహస్య విజ్ఞానమే హిరణ్యము అని వేదార్థము.
హిరణ్య మయమైన గర్భము కలిగిన వాడు హిరణ్యగర్భుడు.
అలా సృష్టికర్త అయిన విశ్వకర్మను హిరణ్యగర్భుడు అను పేరుతో కూడా వేదం ప్రస్తుతించింది.
ఈ విషయం 82 సూక్తంలోని 1, 5 మంత్రాలలో స్పష్టంగా వివరించబడ్డది.
పిత , జనిత , ధాత , విధాత , విహాయా "యో నః పితా జనితా యో విధాతా...."
ఋ. 10.82.3
విశ్వకర్మ జనితా అనగా జన్మకుకారకుడు, తండ్రి. పితా అనగా పాలయిత అని వైదిక అర్థం. తాను సృష్టించుకున్న సంతానాన్ని తానే పోషిస్తాడు కాబట్టి సృష్టికర్తను జనిత, పిత అని, అలాగే విశ్వసృష్టి చేసేవాడు కాబట్టి ధాత. ఆ సృష్టిని ఉంచి రక్షించేవాడు కాబట్టి విధాత.
కల్పాంతమందు విశ్వాన్ని ఉపసంహరించి లయం చేసుకుంటాడు. కాబట్టి విహాయా అనే పేర్లతో సృష్టికర్త విశ్వకర్మను వేదం ప్రస్తుతించింది.

సృష్టికి ముందువెనుకలు!
సృష్టికి ముందు అంతా చీకటి , శూన్యము. శూన్యమనగా ఆకాశమే. ఆ శూన్యంలో ఒక చైతన్యం. ఆ చైతన్యమొక అనంత వెలుగులరాశి , అదొక అగోచరమైన దివ్యశక్తి. ఆకాశాత్మకమైన ఆ దేదీప్య శక్తి రూపరహితము, వాయు-తేజములు నిరాకార దివ్యశక్తి యందు సమ్మిళితములు.

సృష్టి జరుగక ముందు పరబ్రహ్మ స్థితి ఎలా ఉన్నదో వర్ణించిన ఏకైక సూక్తం. ఇటువంటి వర్ణన ఏ గ్రంథంలోను లేదు , ఒక్క ఋగ్వేదంలో తప్ప . పాశ్చాత్య పండితులను దిగ్భ్రాంతిపరచిన ఏకైక సూక్తం. నాసదీయ సూక్తము -
ఋ .10-129-1
సకలదేవతలనూ సృష్టించింది... విశ్వకర్మ పరమాత్మయే ఆది వరాహమూర్తి ... విశ్వకర్మ పరమాత్మ ఇది వేదం ..!
ఆపో వా ఇదమగ్రే సలిలమాసీత్ తస్మిన్ ప్రజాపతి: వాయు: భూత్వా అచరత్
స ఇమామ్ అపశ్యత్ తాం వరాహో భూత్వా అహరత్
తాం విశ్వకర్మా భూత్వా వ్యమార్ట్ సా అప్రథత సా పృథివ్యభవత్
తత్ పృథివ్యై పృథివిత్వం తస్యాశీ అశ్రామ్యత్ ప్రజాపతిః స దేవాన్ అసృజత
వసూన్ రుద్రాన్ ఆదిత్యాన్ తే దేవాః ప్రజాపతిశీ అబ్రువన్
ప్రజాయామహా ఇతి సః అబ్రవీత్ యథాహం యుష్మాగ్ం స్తపసాసృక్ష్యేవం తపసి ప్రజన
నమిచ్ఛధ్వమితి తేభ్యోగ్నిమాయతనం ప్రాయచ్ఛత్
(కృష్ణయజుర్వేదం, కాం.7, ప్రపా.1, అధ్యా.5)
సృష్టి మొదట జలరూపముననుండెను. ఆ జలమునందు ప్రజాపతియగు విశ్వకర్మ వాయురూపుడై సంచరించి, జలనిమగ్నయగు భూమిని, శ్వేత వరాహమూర్తి అవతారమెత్తి ఉద్ధరించి విస్తరించి పృథ్వినిజేసెను (అందుకే ఈకల్పానికి శ్వేత వరాహ కల్పమని పేరు).
పిదప విశ్వకర్మ ప్రజాపతి ... 33 మంది దేవతలను సృష్టించెను. వారే అష్ట వసువులు ( భూమి , ఆకాశం , నీరు ,అగ్ని , వాయు , సూర్య , చంద్ర , నక్షత్ర మండలం = 8 వసువులు) o ఏకాదశరుద్రులు (5 జ్ఞానేంద్రియములు (కళ్లు , చెవులు , ముక్కు , నాలుక , చర్మం) o 5 కర్మేంద్రియములు ( నోరు , చేతులు , కాళ్లు , మలద్వారం ,జనన అవయవం) o 1 మనస్సు = 11 రుద్రులు ) o ద్వాదశ ఆదిత్యులు (12 మాసములు చైత్ర , వైశాఖ , జేష్ఠ , ఆషాఢ , శ్రావణ , భాద్రపద , ఆశ్వయుజ , కార్తీక , మార్గశిర , పుష్య , మాఘ ,ఫాల్గుణ = 12 ఆదిత్యులు) o ఇంద్ర o ప్రజాపతి = 33 . పిమ్మట వారికి తపోవ్రతంబునకు ఆధారమగు అగ్నిని ప్రసాదించి హోమమును సృష్టించి, తపంబుసేయుమని సకల దేవతలను ఆదేశించెను.
విశ్వకర్మ భూమిని నీటినుండి పైకి తెచ్చినాడను విషయమును అధర్వవేదము నందలి పృథివీ సూక్తములోని మంత్రము కూడా వివరించుచునే యున్నది.
"యా మన్వైచ్ఛ ద్ధవిషా విశ్వకర్మా అ న్త రద్దవే రజసి ప్రవిష్టామ్
భుజిష్యం పాత్రం నిహితం గుహా యదావి ర్భోగే అభవన్మాతృ మద్భ్యః" (అథర్వ వేదం 12-1-60)
నీటియందు మునిగిపోయిన యే భూమిని విశ్వకర్మ అందు మునిగి, వెదికి పైకితెచ్చెనో, తెచ్చి దానిని జీవభోగ్యముగా చేసెనో, ఆభూమి మమ్ము రక్షించు గాక, అనగా మాకు భోగ్యమగుగాక అని భావము. విశ్వకర్మ 'భూసృష్టి' చేసినాడని ఇందలి సారాంశము. ఈ అంశమునే "అద్భ్యః పృథివీ" అన్న ఉపనిషద్వాక్యమును చెప్పుచున్నది.
జలమగ్నమైన భూమిని నీటినుండి విశ్వకర్మ ఉద్ధరించినాడని యజుర్వేదమును, అధర్వవేదములోని ఈ మంత్రమును చెప్పుచుండెను . కనుక వసురుద్రాదిత్యుల సృజించినది జగత్కారణుడైన 'విశ్వకర్మయే' అని దీనినిబట్టి స్పష్టమగుచున్నది. అతడు సహస్రాధిక కర్మములనుచేయు విశ్వకర్మ కనుకనే భూమిని సృష్టించినాడు. వసురుద్రాదిత్యులను గూడ సృష్టించినాడనుట ఎఱుగదగిన రహస్యము.
విశ్వకర్మ స్వయంభువు
శ్లో॥ నభూమి న జలం చైవ న తేజో నచ వాయువః
నచ బ్రహ్మ నచ విష్ణుశ్చ నచ రుద్రశ్చ తారకా :
సర్వశూన్య నిరాలంబే స్వయంభూ విశ్వకర్మణ: (మూల స్తంభము).
భావము : పృథివి , జలము , అగ్ని , వాయువు , ఆకాశము , సూర్య , చంద్ర , గ్రహ నక్షత్రాదుల తో కూడిన ఈ విశ్వమేమియు లేనప్పుడు బ్రహ్మ విష్ణు రుద్రాదులేవ్వరూ ఉద్భవించకమునుపు అంతటా ఉన్న మహా శూన్యమున పరిశుద్ధ చైతన్యముగా వ్యాపించి ఏ పరమాత్మ యుండెనో అతడే తనంత తానుగా ఉద్భవించిన వాడు శ్రీ విశ్వకర్మ పరబ్రహ్మ , అతడే పరమేశ్వరుడు.
వేదము అనగానేమి?
"వేదమనగా జ్ఞానము". వేద శబ్దము "విద్ జ్ఞానే" అనుధాతువు నుండి ఉత్పన్నమైనందున వేద శబ్దమునకు జ్ఞానమని అర్థము మరియు సత్యం మాత్రమే తెలుపు జ్ఞానమునకే వేదమని పేరు.
విశ్వకర్మ భగవానుడు
ఆయన ఈ చరాచర సృష్టి నిర్మాత. మొదటి యజ్ఞకర్త. ఈ భూమికీ .. మనందరికీ తండ్రి. మనల్ని సృష్టించి మన తలవ్రాతల్ని వ్రాసేవాడూ ఆయనే. మనల్ని పాలించేదీ , ...పోషించేదీ ఆయనే.. కేవలం మనః సంకల్ప మాత్రంగానే సృష్టినీ చేయగలడు. లయమూ చేయగలడు. ఎవరిచే ఈ విశ్వమంతా సృష్టించబడిందో అతడే.. విశ్వకర్మ.
ఇవి వేదం చెప్పిన మాటలు.
ఋగ్వేదం - జగత్ సృష్టికర్త , యజుర్వేదం - తొలి హోత(యజ్ఞకర్త) , సామవేదం - సర్వకార్య సమర్థుడు , అధర్వవేదం - సకల ప్రాణదేవుడు , ఉపనిషత్తులు - అందరి అంతరాత్మ , సర్వ దేవతాత్మకుడు , సకలదేవతార్చితుడు.
విశ్వకర్మా దిశాంపతిః సనః పశూన్ పాతు సః అస్మాన్ పాతు తస్మై నమః
ప్రజాపతి రుద్రో వరుణో గ్ని ర్దిశాంపతి సనః పశూన్ పాతు సోస్మాన్ పాతు తస్మై నమః
(కృష్ణయజుర్వేదం, కాం.5, ప్రపా.5, అను.5)
భావము : సమస్త దిక్కులకూ అధిపతియైన విశ్వకర్మ పరమేశ్వరుడు మమ్ములను రక్షించుగాత.! మా పశు వులను రక్షించుగాత!! ఎందుచేతనంటే విశ్వకర్మ భగవానుడే సర్వ వ్యాపకుడు గనుక, ఆయనయే మమ్ములను సర్వదిక్కులనుండి రక్షించగల సమర్థుడు. ఆయనయే సర్వజనకుడు కనుక ఆయనయే దేవ, మానవ, పశు పక్ష్యాది సర్వులను రక్షించగల సమర్థుడు.
బ్రహ్మణస్పతి అనగా గణపతి
గణానాం త్వా గణపతిగ్ం హవామహే।
కవిం కవీనా ముపమ శ్రవస్తవమ్ ।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ॥
ఆనః శ్రుణ్వ న్నూతిభిః సీద సాదనమ్॥ (ఋ - 2.23.1)
గణపతి యనగా గణములకు అధిపతి. గణములనగా రుద్రసంతతి , ప్రమథ గణములు , మరుద్గణములు కావచ్చును. లేదా శిల్పిగణములు కావచ్చును. మరుత్తులు శిల్పులే.అందులో అగ్రగణ్యుడైన గణపతియే బ్రహ్మణస్పతి.
బ్రహ్మణస్పతి యన బ్రహ్మజ్ఞానమున కధిపతి. అతడే బృహస్పతి, వాచస్పతి "వాచస్పతిం విశ్వకర్మాణ మూతయే" (ఋగ్వేద. 10.81.7) తను శ్రుతి ప్రకారము వాచస్పతియు (బ్రహ్మణస్పతి) విశ్వకర్మయు నొక్కరే , కవులకు కవి యైన బ్రహ్మణస్పతియే సమస్త పూజారంభములందు గణపతిగా పూజింపబడుచున్నాడు.
బ్రహ్మణములు అనగా మంత్రములు. వేద మంత్రములకు అధిపతి. ఇది ప్రధాన వైదిక అర్థం వేద మంత్రములకు అధిపతి అనగా సర్వమంత్రములకు అది దేవత.
సావిత్ర మంత్ర మనకు అది దేవత సవిత.
ఆయా మంత్రములకు అధిపతి అనగా ఆయా మంత్రములచే స్తుతించబడు దేవతలు ఎవరైతే ఉన్నారో వారందరకు అధిపతి.
గణానాం త్వా గణపతిగ్ం
వసువులు రుద్రులు ఆదిత్యులు ఇత్యాది సమస్తదేవతాగణములకు అధిపతి.
కవిం కవీనాం... కవుల కు కవిని శ్రేష్ఠులందరకు శ్రేష్ఠుని.
సర్వ శ్రేష్ఠుని జ్యేష్ఠరాజం సర్వలోకాధిపతిని విశ్వకర్మ పరమాత్మను
శృణ్వన్.. సీద సాదనమ్
మా హవిస్సులను స్వీకరించి, మా మంత్ర పూర్వక ప్రార్థనలను విని మమ్ము కాపాడుటకై
మా యజ్ఞశాలకు ఆహ్వానించుచున్నాను.

"నమో విశ్వకర్మణే" అనే సప్తాక్షరీ మహామంత్రాన్ని కృష్ణ యజుర్వేదం 3.2.8 ఉపదేశించింది.
పంచ బ్రహ్మలు
భగవంతుని శక్తిని చిచ్ఛక్తి అంటాము ప్రజ్ఞానమే దాని రూపం. అది వివిధ శక్తుల రూపాలలో ఈ విశ్వంలో దర్శనమిస్తున్నదని పైన తెలుసుకున్నాము. అలాగే నామరూప రహితుడైన విశ్వబ్రహ్మ విశ్వసృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహములను ఐదు దైవకార్యాలు నిర్వహించటానికి ఐదు దేవతా రూపములను ధరించెను.
1. శివుడు : అనంతమైన రోదసిని , అగ్నిని సృష్టించాడు. ప్రణవనాదమే ఆయన దేహం ఆదిశక్తి చిచ్ఛక్తియే ఆయన శక్తి (సంహారకర్త)
2. విష్ణువు : అనంతమైన తేజస్సును, వాయువును సృష్టించాడు. పరోరజనీ ఆయన దేహం , పరాశక్తి ఆయన శక్తి (స్థితి కర్త)
3. త్వష్ట బ్రహ్మ : అనంతమైన శబ్దరాశిని, అగ్నిని, గ్రహ, నక్షత్రరాసులను, భూమిని, ప్రాణుల్నీ సృష్టించాడు. ప్రాణాగ్నియే ఆయన దేహం, ఇచ్ఛాశక్తి ఆయన శక్తి, (సృష్టి కర్త)
4. ఇంద్రుడు : అనంతమైన ఆకర్షణ వలయాలను, జలమును సృష్టించాడు విద్యుత్ తేజమే ఆయన దేహం. క్రియా శక్తి ఆయన శక్తి పరిణామ కర్త (తిరోధాన కర్త)
5. అదిత్యుడు : ప్రతి బ్రహ్మాండంలోను ఒక సూర్యుని రూపంలో ఉంటాడు. మనము నివసించే ఈ భూమిని సృష్టించాడు. పరమాణు విద్యుత్తు తేజమే ఆయన దేహం. జ్ఞాన శక్తి ఆయన శక్తి. (అనుగ్రహా కర్త)
పైన చెప్పిన బ్రహ్మ స్వరూపాలు ఈ విశ్వం ఉన్నంత వరకూ శాశ్వతమైన సత్య స్వరూపాలు. వారే పంచ బ్రహ్మలు. భగవంతుడు పంచబ్రహ్మ స్వరూపాలలో ఉండి ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడని వేదం, పురాణం, ఉపనిషత్తులు స్పష్టంగా చెప్పాయి. మిగిలిన దేవతలందరూ ఉపదేవతలు మాత్రమే.
ఈ పంచ బ్రహ్మల తత్వం తెలుసుకొనే ముందు వారిని గూర్చి వేదాలు ఏం చెప్పాయో ఒకసారి అవలోకించవచ్చు. పరమాత్మను దర్శించేటప్పుడు "సబ్రహ్మ, సహరి, సశివ, సేంద్రః సోఅక్షరః పరమ స్వరాట్" పంచ బ్రహ్మలు పరమాత్మయేనని నారాయణ సూక్తము తెలుపుచున్నది.
కృష్ణయజుర్వేదం తైత్తిరీయ సంహిత నాలుగవ అధ్యాయంలోని మూడవ ప్రశ్న యందు పంచబ్రహ్మలు పంచ ఋషుల రూపమున ఆవిర్భవించినారని వర్ణన కలదు.
పురాణాలలోనూ ఇదే అంశం వివిధ సందర్భాలలో ప్రస్తావించబడినది. "సద్యోజాత ముఖమాసీత్ మను విశ్వకర్మణే బ్రహ్మణ ఉత్పత్తిః వామదేవ ముఖమాసీత్ మయ విశ్వకర్మణే బ్రహ్మణ ఉత్పత్తి: అఘోర ముఖ మాసీత్ త్వష్ట విశ్వకర్మణే బ్రహ్మణ ఉత్పత్తి: తత్పురుష ముఖ మాసీత్ శిల్పి విశ్వకర్మణే బ్రహ్మణ ఉత్పత్తిః ఈశాన్య ముఖ మాసీత్ విశ్వజ్ఞ విశ్వకర్మణే బ్రహ్మణ ఉత్పత్తి:"
"సుపర్ణ, స్సానగశ్చైవ, సనాతన, ఇతి స్మృతః గురు శ్రేష్ఠో హభూనశ్చ ప్రత్నో ధాత్రీసురక్షకః విశ్వకర్మ ముఖోద్భూతా బ్రహ్మణః పంచకీర్తితాః"
సుపర్ణ, సానగ, సనాతన, అహభూన, ప్రత్నులనెడి అయిదుగురును విశ్వకర్మ తేజో ముఖోద్భూతులైన పంచబ్రహ్మలని భావము . వీరు విశ్వకర్మయొక్క సద్యోజాత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానములనెడి తేజో ముఖములనుండి సానగ, సనాతన, అహభూన, ప్రత్న, సుపర్ణులనెడి నామములతో ప్రభవించినారు.

**పంచ బ్రహ్మలు : వీరే పూర్వఋషులు :**

ఈ సానగాదులను "పూర్వఋషులని" ఋగ్యజురాది వేదములు అనుచున్నవి. యజుర్వేదీయ విశ్వకర్మ సూక్తములోని-
"త ఆయజన్త ద్రవిణగం సమస్మా ఋషయః పూర్వే జరితారో నభూనా, అసూర్తా సూక్తా రజసో విమానే యే భూతాని సమకృణ్వన్నిమాని," సృష్ట్యాదియందు విశ్వకర్మనుండి పంచఋషులే కాక, సప్తఋషులుకూడ కలిగినారని విశ్వకర్మసూక్తములోని మంత్రమే చెప్పుచున్నది.

**సప్తఋషులు :**

"విశ్వకర్మా మనసా యద్విహాయా ధాతా విధాతా పరమోత సంధృక్, తేషా మిష్టాని సమిషా మదన్తి యత్ర సప్తర్షీ న్పర ఏక మాహుః - యజు.కాం.4-6-2.
సప్తర్షులు విశ్వకర్మనుండి పుట్టినారను విషయమును అథర్వవేదము కూడా ఇట్లు ప్రతిపాదించుచున్నది.
"విశ్వకర్మాణం తే సప్త ఋషివన్త మృచ్ఛన్తు, యే మాఘాయవ ఉదీచ్యాదిశో భిదాసా."
- అథర్వ.కా.19, సూ.18, మంత్రము.7
విశ్వకర్మ సానగాదులైన పంచఋషులకే గాక, మరీచ్యాదులైన సప్తఋషులకు కూడా తండ్రియైనట్లు తెలియుచున్నదికదా. ఈ అథర్వవేదమంత్రమునకు కీ.శే. వద్దెపాటి నిరంజనశాస్త్రి కవిశేఖరుల తెలుగుపద్యమును చూతము,
గీ."ఎవ్వ రుత్తరదిశ నుండి యేగుదెంచి అఘచయంబుల మము ద్రోతు రట్టి రిపులు సప్తఋషుల సృజించు ప్రసన్న విశ్వ కర్మ తేజో గ్ని దగ్ధత గాంత్రుగాక!"
ఈ విషయమును గీతాప్రమాణములో కూడా సాయణులు దిగువ అథర్వ వేదమంత్ర భాష్యములోనే స్పష్టీకరించిన ఘట్టమును చూతము.
"విశ్వకర్మా మా సప్తఋషిభి రుదీచ్యాదిశః పాతు తస్మిన్ క్రమే తస్మిం ఛ్రయే తాం పురం ప్రేమి. స మా రక్షతు, స మా గోపాయతు, తస్మా ఆత్మానం పరిదదే స్వాహా."
- అథర్వ. కాం.19, సూ.17, మంత్రము.7.

**పంచాంగము పుట్టుక వివరణ**

తిథిప్రోక్తం మనుబ్రహ్మ! వారస్య మయ సంభవం!! నక్షత్రం త్వష్ట రూపంచ! శిల్పయోగం తదైవచ!! దైవజ్ఞం కరణంచైవ ఇత్యేతత్! అంగలక్షణం!!
దీనిని బట్టి తిథిని మనుబ్రహ్మ , వారాన్ని మయబ్రహ్మ , నక్షత్రాన్ని త్వష్టబ్రహ్మ ,యోగాన్ని శిల్పిబ్రహ్మ , కరణాన్ని విశ్వజ్ఞబ్రహ్మ ఇలా పంచాంగాన్ని ఐదుగురు బ్రహ్మలు రూపొందించారని అర్థమౌతుంది..
ఈ పంచబ్రహ్మలే సనాతన వైదిక బ్రాహ్మణులు.. వీరే

**మూల పురుషులు.**

గాయత్రీ అనే పేరుమీద ప్రసిద్ధమైన సవితృమంత్రార్థం: గాయత్రీ మంత్రముచేత ఉపాసింప తగినవాడు "విశ్వకర్మ"యే అని తెలియజేయగలము. గాయత్రీ పదము స్త్రీ లింగములో ఉన్నను గాయత్రీ మంత్రార్థము మాత్రము పుంలింగపరమయ్యే ఉన్నది. ఎట్లో చూతము- సవితృ మంత్రము ఋగ్వేదములో 3వ మండలమున 62వ సూక్తములో 10వ ఋక్కు ఇది గాయత్రి అనెడి ఛందస్సులోనే ఉన్నది.
" తత్సవితు ర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహి దియో యో నః ప్రచోదయాత్." (ఋ. 3-62-10)
దీనికి సాయణులభాష్యము ననుసరించి అర్థమును చూతము.
తా॥ ఏ సవితృదేవుడు మాయొక్క ధర్మధర్మాది విషయములైన బుద్ధులను ప్రేరేపించుచున్నాడో, ఆ అంతః ప్రేరకుడైన సవితృదేవుని యొక్క శ్రేష్ఠమైన భర్గమను తేజమును ధ్యానించుచున్నాము. అనగా సృష్టికర్తయు, బుద్ధిప్రేరకుడును అగు విశ్వకర్మ భగవానుని ధ్యానించుచున్నామని భావము.


**కన్యాసంక్రాంతి విశిష్టత**

కన్యా సంక్రాంతి (సెప్టెంబరు 17), అనగా.. సూర్యుడు కన్యారాశిలోకి ప్రవేశించే పర్వదినం.
కన్యారాశికి సంబంధించినది చిత్తా నక్షత్రం. చిత్తా నక్షత్రానికి అధిపతి విశ్వకర్మ (త్వష్ట). సూర్యుడే ప్రత్యక్ష విశ్వకర్మ కనుక, విశ్వకర్మ ఆధిపత్యం కలిగిన నక్షత్ర సంబంధ రాశిలోకి, సెప్టెంబరు 17 న సూర్యుడు ప్రవేశిస్తాడు కనుక ఈరోజును
"విశ్వకర్మ పర్వదినం" అంటారు. కాబట్టి ఈరోజున.. ఈ మంత్రం యథాశక్తి జపించి, సూర్యభగవానునికి అర్ఘ్యం అర్పించి, ఆయురారోగ్య, ఐశ్వర్య వివాహయోగ, అన్యోన్య దాంపత్య, సత్సంతాన, వంశాభివృద్ధి ప్రదాతయగు విశ్వకర్మ భగవానుని అనుగ్రహం పొందండి.
భారత పూర్వ రాష్ట్రపతి తాత్త్వికులైన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పండితులు (Indian Philosophy Page No.102) భారతీయతత్వ శాస్త్రము అను గ్రంథమున విశ్వకర్మను గూర్చి యిట్లు వ్రాసియున్నారు.
"The First germ is the world egg floating on the primeval waters of chaos , the Principle of the universe of life. From it arises Vishwakarman the first borne of the Universe. The Creater and maker of the world "
భావం : సృష్ట్యాదియందు మాయ అనే మావిలో విశ్వ జగత్తునకు మూలాధారమైన బ్రహ్మాండ బీజము(హిరణ్యగర్భము) తేలియాడు చుండెను. అట్టి బీజము నుండి మొదటివానిగా సమస్త విశ్వమును ధరించు సృష్టికర్తగా విశ్వకర్మయును, విశ్వపదార్థమును ఉదయించినవి.
శ. 6.13 -- Visvakarman
Not the artificer of the gods, but, as appears from both text and comment,
the maker of all, the creator, paramesvara - -
- H.H. Wilson
(sanskrit professor, first rigveda english translater)
తెలుగు అనువాదం: వేద మంత్రములు మరియు భాష్యములు రెండింటి ప్రకారం, ఆయన సర్వస్య కర్త, సృష్టి కర్త, పరమేశ్వరుడు, పరమాత్మ. (విశ్వకర్మ దేవతల శిల్పి కాదు, దేవ శిల్పి అని పురాణ కథనం మాత్రమే)
డా॥దాశరథి రంగాచార్యగారి "శుక్ల యజుర్వేద సంహిత" ఆంధ్రానువాద ఆలోచనామృతం.
ముందుమాట (పే. నం . XLVII)
వేద దేవతలు నేడులేరు. వారికి ఆరాధన లేదు. ఇవ్వాళ రామ కృష్ణాది అవతారాలు, వారికి ఆలయాలు ఆరాధనలు ఉన్నాయి. నేడు బుద్ధునికి జైనతీర్థంకరులకూ, ఆదిశక్తి పరాశక్తులకు, జానపద దేవతలకు, ముత్యాలమ్మ, గంగానమ్మ, మరిడమ్మ, పోశమ్మలకు ఆలయాలూ, ఆరాధనలు ఉన్నాయి.
ఈ మధ్య కొత్త కొత్త దేవతలు(?) అవతరిస్తున్నారు. సాయి, సత్యసాయి, రాఘవేంద్రస్వామి, సంతోషిమాత లాంటివారు. కాలక్రమంలో మరికొందరు రావచ్చు.
పరమాత్మ సత్యస్వరూపుడు. ఇంతవరకు ఎంతటి మహర్షులకు ఆతని దర్శనమే కాలేదు. సృష్టి స్థితి లయకారుడగు పరమాత్మ అగమ్యగోచరుడు. అనిర్వచనీయుడు. పరమాత్మ లభించడు, అందడు. ఆ పరాత్పరుడే సమస్తాన్నీ సృష్టించాడు. ఆధారం లేకుండానే భూమిని, సూర్యచంద్రాది గ్రహనక్షత్రాదులను సృష్టించాడు. విశ్వం, భూమి, సూర్య, చంద్ర, గ్రహ, నక్షత్రాదులకు పరమేశ్వరుడే ఆధారభూతుడు.
మరి.. ఆ పరాత్పరుణే కదా వేదం విశ్వకర్మ అని చెప్పింది..!
విశ్వంలోని ప్రతి జీవికి పరమాత్మ ఒక్కడే విశ్వకర్మ పరమాత్మ ది యూనివర్సల్ గాడ్
కన్య సంక్రమణం విశ్వకర్మ పరమాత్మ యజ్ఞ మహోత్సవం సందర్భవంగా సెప్టెంబర్ 17న
సేకరణ : బ్రహ్మశ్రీ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు
వ్యవస్థాపకులు
శ్రీ వీర బ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ (రి) విశాఖపట్నం.

# ఒక్కటే జీవితం... అస్సలు వదులుకోవద్దు.

## సమస్యల కంటే ప్రాణమే విలువైనది... ధైర్యంగా ఎదుర్కొని పరిష్కార మార్గం వెతకాలి.

ట్రైనెట్ లైవ్ టీవీ ప్రత్యేక కథనం:




జీవితంలో ఎదురయ్యే సమస్యలు, అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు, పరీక్షల్లో అపజయాలు, నమ్మినవారి మోసం వంటి పరిస్థితులు మనిషిని తీవ్ర నిరాశకు గురిచేయవచ్చు. అయితే ఎంతటి సమస్య ఎదురైనా జీవితాన్ని వదులుకోవాలనే నిర్ణయం తీసుకోకుండా, కాస్త ఓపికతో పరిస్థితులను ఎదుర్కొని పరిష్కార మార్గం వెతకాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎం. జయకృష్ణారెడ్డి సూచించారు.

ఒక రోజు రైలు ప్రయాణం. క్రిక్కిరిసిన జనం. ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళతో సందడిగా ప్రయాణం సాగుతోంది. ఇంతలో ఒక అరుదైన వ్యాధినలన నడవలేని ఒక వ్యక్తి ఆపిల్స్ భుజాన వేసుకుని అమ్మడం ప్రారంభించాడు. ఇది చూసి రైలులో నా ప్రక్కన కూర్చున్న వ్యక్తి నాతో ఇలా అన్నాడు.

”ప్రయాణీకులకు సేవచేయడంలో వచ్చే ఒకటో, రెండు రూపాయిలతో కుటుంబాన్ని పోశిస్తూ, ఎలాగైనా బ్రతకాలని తపించే ఆ వ్యక్తిని చూస్తుంటే, మరి నాకు జీవితంలో ఎదురయ్యే సమస్యలకు చావాలనిపించే ఆలోచనలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు” అని.

ఒక్క క్షణం ఆ మాటలు వినగానే నేను మౌనంగానే ఉండిపోయాను. అతని మాటల్లో నిజం లేకపోలేదు అనిపించింది.

ఇటీవల వార్తల్లో ఇలాంటి చాలా సంఘటనలు చూస్తుంటాము. మార్కులు సరిగా రాలేదని తండ్రి మందలించాడని, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదని, ఒక విషయంలో అవమానకరంగా మాట్లాడారని, ‘తన’ అనుకున్నవాళ్ళు మోసం చేసి వెళ్ళిపోయారని, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయని, ఈ బాధలన్నింటికీ జీవితం వద్దని, ఎంత ప్రయత్నించినా ఇక ఉపయోగం లేదని ఇలాంటి చాలా కారణాలతో ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు తరచుగా వింటున్నాం కదా!

ఏదైనా ఒక వస్తువును కిందకు దించకుండా అరచేతిలో అలానే మోస్తూ ఉంటే కాసేపటికి నెప్పి ప్రారంభమై, మోచేతి గుండా భుజం చాలా నోప్పి పెరుగుతుంది. ఇక్కడ సమయం పెరిగిన కొద్దీ వస్తువు బరువు పెరగలేదు, కేవలం మనం ఆ వస్తువుని ఎంత ఎక్కువ సేపు చేతిలో మోస్తామో అంత ఎక్కువగా నోప్పి ఉంటుంది. మరి తల్లి 9 నెలలు ‘బరువు’ అని అనుకోకుండా మనల్ని మోసింది. బిడ్డని కనే సమయంలో తను ఎదుర్కొనే ఆ ప్రసవ వేదన తనకి పునర్జన్మ లాంటిది. మనల్ని ఈ భూమిమీదకు తీసుకురావడం కోసం తల్లి 9 నెలల పాటు పడే ఆ నోప్పి కంటే పెద్దవా మనం జీవితంలో ఎదుర్కొనే సమస్యలు?

ఒక్కసారి ఆలోచించండి!

నేను “సమస్యలు చిన్నవి” అనడం లేదు, సమస్యల్లో ఉన్నప్పుడు “బాధ ఉండదు” అని కూడా అనడం లేదు. కానీ ఆ సమస్య పరిష్కారమయ్యేంత వరకు కాస్త ఓపికగా ఉండాలి అని చెప్పడమే నా ఉద్దేశం.

మనం ఎంత వద్దనుకున్నా ఏదో ఒక రోజు ప్రాణం పోవాల్సిందే, కానీ ఒకసారి పోతే మళ్లీ ప్రాణం తెచ్చుకోగలమా?

”ఒక్కటే జీవితం... ఏం జరిగినా సరే, అస్సలు వదులుకోవద్దు.”

ఇక సమస్యలంటారా...? ఏ వ్యక్తి కూడా పుట్టినప్పటి నుండి చనిపోయేదాకా ఒంటరిగా బ్రతకలేడు.

సమాజంలో మన చుట్టూ ఉండే వ్యక్తులతో కలిసి బ్రతకాల్సిందే. ఆ చుట్టూ ఉండే వ్యక్తులందరూ మన లాగే మన లాంటి సాంఘిక, ఆర్థిక పరిస్థితుల్లో పెరిగి ఉండకపోవచ్చు. కాబట్టి వారందరి ఆలోచన, ప్రవర్తన మనలాగా ఉండకపోవచ్చు. వారి ప్రవర్తన ద్వారా మనకు ఇబ్బంది, మానసికంగా అలజడి ఏర్పడవచ్చు.

కాబట్టి ఏ వ్యక్తికైనా ఇతరుల ద్వారా అవమానం, మోసం, ఒంటరితనం అనేవి ఎప్పుడు, ఏ విధంగానైనా జరగవచ్చు. అది మనకు మాత్రమే జరిగినట్లు, తాత్కాలికంగా ఊపిరి ముగించేయాలని అనుకోకూడదు.

మనకున్న ఏ ఆలోచన వలన ఈ సమస్య వచ్చిందో ఒక్కసారి ఆలోచించండి. ఆ ఆలోచనని ఎలా మార్చుకోవాలో తెలుసుకో. మనుషుల అసలైన ప్రవర్తన ఇప్పటికైనా తెలిసినందుకు సంతోషించు. పదే పదే జరిగిన సంఘటనను మనసులో గుర్తు చేసుకుంటూ ఉండకు, సంఘటన మూలాలు గుర్తించు. దానివల్ల మనం ఎలా ఆలోచించడం నేర్చుకోవాలి, మరొకసారి ఇలాంటి సంఘటన రాకుండా ఉండాలంటే ఏం చేయాలి అనే విషయాల గురించి ఆలోచించు. నువ్వు నమ్మిన అతి కొద్దిమంది దగ్గర అవసరమైతే చర్చించు. ఒక పరిష్కార మార్గం వెతుకు.

ఏ సమస్య అయినా మన ప్రాణం కంటే పెద్దది కాదు. బ్రతికున్నంత వరకు ఈ భూమిమీద మనదంటూ ఒక ముద్ర వేయాల్సిందే.

మనం పోయేలోపు చుట్టూ ఉన్న పదిమంది కళ్ళలో సంతోషం నింపాలి. మన పని నైపుణ్యంతో పదిమందికీ స్ఫూర్తినివ్వాలి. అందుకోసం ఏ కష్టమైనా తట్టుకుని నిలబడగలిగేలా ఉందాం.

చనిపోవాలనే ఆలోచన వచ్చిన క్షణం తల్లి మనల్ని భూమిమీదకి తీసుకురావడానికి పడిన కష్టం, ఇన్ని సంవత్సరాలు తన ప్రాణాల కన్నా ఎక్కువగా మనమీద చూపిన ప్రేమని గుర్తు చేసుకో! మన గురించి తల్లిదండ్రులు గర్వంగా చెప్పుకునేలా ఎదుగుదాం. మనం పరిష్కరించలేనంత వరకే సమస్య మనల్ని ఇబ్బంది పెడుతుంది. ఒక్కసారి పరిష్కారం ఆలోచించు, దాన్ని అమలు చేస్తే ఇక అది సమస్యే కాదు.

చివరగా చెప్పేది ఒకటే...

ప్రాణం తనంత తాను పోయేవరకు బ్రతుకుదాం.

జీవితం ఎలా ఉన్నా సరే పోరాడుదాం...

ఉన్నంత వరకు పదిమందికీ స్ఫూర్తినిద్దాం.

రచయిత వివరాలు

వీ. JAYA KRISHNA REDDY

(M.S. Counseling & Psychotherapy)

Motivational Speaker

# చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవ

ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతికిరణం



అంటే పుణ్యం కానీ ,పాపం కానీ ....ఎవరు ఏది చేసుకుంటే ఆ ఫలితాన్ని వారే అనుభవించక తప్పదు.

కొన్నాళ్ల క్రితం అఖిల విశ్వం భయంకరమైన విపత్కర పరిస్థితిలో పడింది.దీనికి కారణం ఎవరు.మనిషిలోని స్వార్థపు ఆలోచన కాదా.

చైనా వాడికి తన తోటి దేశాలను నాశనం చేయాలి,తాను అగ్ర రాజ్యమై ఏలాలి అన్న స్వార్థ చింతన కాదా ఈ విపరీతానికి కారణం.

ఏమైంది చివరకు. ముందుగా తన దేశమే ఆపద పాలు అయ్యింది.

ఆ తర్వాత ప్రపంచదేశాలు ఆ మహమ్మారి బారిన పడ్డాయి.

లక్షలాది పౌరులు పిట్టల్లా రాలిపోయారు.ఆ మరణ మృదంగం చైనాలో నే కాక ప్రపంచమంతా పాకిపోయి మారు మ్రోగి పోయింది.

పురుగు పట్టిన పప్పుని కాలే ఎండలో ఎండబోస్తే

కలిసి ఉన్న మంచి పప్పు కూడా కాలిపోయిందట. అలా ఉంది పరిస్థితి.మన లెక్క కాదు.భగవంతుని లెక్క ఒకటి ఉంటుంది.తప్పొప్పులు ఆయన బేరీజు వేస్తాడు. మనం చేసింది మనకు కరెక్ట్ కావొచ్చు .ఆ పరమాత్మ లెక్క అనేది ఉంటుంది.అందులో ఉంటుంది .మన చిట్టా.పాపపుణ్యాల చిట్టా.దుర్యోధనుని దుర్మార్గపు ఆలోచనలకి కురుక్షేత్ర యుద్ధం జరిగింది. జననష్టం జరిగింది.

ప్రపంచ యుద్ధాలు జరిగాయి.అప్పుడూ అంతే. సర్వ నాశనం జరిగింది.చివరకు సాధించిందేమిటి.వినాశం తప్ప.

వినాశకాలే విపరీత బుద్ధి.అంటే అదే.

ఎవరైనా సరే మోసం చేసి సంపాదిస్తే కలకాలం అనుభవిస్తున్నాడా ?కట్టుకొని పోతున్నాడా ?

ఎంతటి గొప్ప యోధుడైనా, చక్రవర్తి అయినా,మహా బలాఢ్యుడైనా మృత్యువు కౌగిట చేరక తప్పదు.ఎవరూ పోయేటప్పుడు తీసుకు పోయేది ఏమీ లేదు.మన శరీరమే మనతో రాదు.

ఇప్పుడు కూడా చూడండి నేపాల్ వరదలు.

ప్రకృతి ఉగ్ర రూపానికి భవంతులే కుప్పకూలిపోయాయి. ఊళ్ళకు ఊళ్ళు కొట్టుకుపోయాయి. వేలాదిమంది జనం ఆ ఉపద్రవానికి కనపడకుండా పోయారు, కొట్టుకుపోయారు.

ఆశపడి చేర్చుకున్న కూర్చున్న ఆస్తులన్నీ నీళ్ల పాలైపోయాయి. ఎందరో మట్టిలో కూరుకు పోయారు. ఎటు చూసినా ప్రకృతి విలయ తాండవం. ఈ తల రాతలు రాసింది ఎవరు.

నిజంగా దారుణం కదా.

అందుకే జనులారా. మంచి ఆలోచనలే చేయండి.మంచి ఫలితాలు వస్తాయి.మనిషిగా బ్రతకండి.

**సన్మంగళాని భవంతు**

శుభోదయం.. శశిబాల

ఎవరు చేసిన ఖర్మ వారనుభవించక ఎవరికైనను తప్పదన్నా...ఏనాడు ఏ తీరొ ఎవరు చెప్పగలరు అనుభవించుట చిత్రమన్నా...

ఎవరు చేసిన పాపం వారనుభవించక తప్పదు.మన లెక్కల్లో మనం తప్పు కాకపోవచ్చు.కానీ భగవంతుడి లెక్క ఒకటుంది. భగవంతుడు మనలోనూ వున్నాడు.మన అంతరాత్మనే.అది మనకు తప్పు చేసినప్పుడల్లా చెబుతూనే ఉంటుంది.కానీ మనమే వినం.

బాబా గారు చెప్పారు...” Help Ever ..Hurt Never” అని.చేతనైతే సాయం చేయాలి.లేకుంటే ఊరుకోవాలి.అంతే కాని ఎవరికీ హాని తలపెట్టకూడదు.మోసం చేసి,కడుపులు కొట్టి సంపాదించినది నిలువదు .ఒకవేళ నిలిచినా అది అనుభవించే వారసులకు ఆ పాపం చేరుతుంది ఆస్తులు చేరినట్లు.

మన కళ్ళముందే ఎన్నో ఉదాహరణలు.ఎందరో కళ్ళముందే తమ వారిని ఆక్సిడెంట్ ల రూపంలో పోగొట్టుకుంటారు. ఎంత డబ్బు ఖర్చు పెట్టినా బ్రతికించుకోలేరు.ఎందుకు.

కొందరంటారు.మేము అందరికీ ఉపకారమే చేసాము .అయినా మాకెందుకిలా జరుగుతున్నది అని ఆక్రోశిస్తూ వుంటారు.అప్పుడు గ్రహించుకోవాలి.ఈజన్మలో ఏ పాపం చేయకున్నా పోయిన జన్మ ఖర్మ ఫలాన్ని అనుభవిస్తున్నామని. ఈ విషయం ముందు అర్థం కాకున్నా ఆఖరి ఘడియల్లో అర్థమౌతుంది.కానీ అప్పటికే సమయం.మించిపోతుంది.

కనుక మిత్రులారా మీరు చేసుకుంది మీకే..పాపమైనా,పుణ్యమైనా.ఎప్పుడు ఎవరికి ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు.”Life is a miracle.”

చరిత్ర పునరావృతం అవుతుంది

శుభోదయం.. శశిబాల

# అనపర్తిలో ఇంజనీర్స్ డే వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

అనపర్తిలోభారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను పురస్కరించుకుని ఘనంగా ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అన్ని శాఖల ఎస్ఈలు, ఈఈలు, డీఈలు, ఏఈలతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అన్ని శాఖల ఇంజనీర్లు ఘనంగా సత్కరించగా.. ఎమ్మెల్యే కూడా వివిధ శాఖల ఎస్ఈలు, ఈఈలు, డీఈలను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నిత్యం విధులతో బిజీగా ఉండే ఇంజనీర్లు ప్రత్యేకంగా వేడుకలు జరుపుకునే అవకాశం దొరకదని, యువ ఇంజనీర్లు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జీవిత చరిత్ర, జీవనశైలి






తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చాలా తక్కువ సమయంలో ఏర్పాటు చేసినప్పటికీ,

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్తులోనూ ఈ వేడుకలను ప్రతి సంవత్సరం నిరంతరం కొనసాగించడం ద్వారా భావి ఇంజనీర్లలో స్ఫూర్తి నింపవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యానికి అనుగుణంగా అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అదే ఆలోచనతో అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని, ఈ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# సామ్రాట్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనవినాయక చవితి వేడుకలు .

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా సామర్లకోట బలుసులపేట లో ఉన్న సామ్రాట్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రిమహోత్సవాలువైభవంగాప్రారంభమయ్యాయి. ఉదయం ప్రత్యేక పూజలు, కలశ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని,

భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా



కార్యక్రమాలతో పాటు భక్తులకు వివిధ సేవా కార్యక్రమాలునిర్వహించనున్నట్లుతెలిపారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో సామ్రాట్ గణేష్ అసోసియేషన్ సభ్యులు నేతల హరిబాబు ,సాయి భార్గవ్ , సంజయ్,శాండీ,విజయ్, జాషువా ,గీత,ప్రీతీ,మౌనిక పాల్గున్నారు

# ఏలేశ్వరం లో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్స్ దొంగలను పట్టుకున్న, యస్ ఐ రామలింగేశ్వరరావు

## దొంగలనుండి 70.5కేజీల రాగి వైర్ స్వాధీనం

**నిందితులను కోర్టుకు తరలింపు 14 రోజులు రిమాండ్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఏలేశ్వరం ప్రత్తిపాడు అన్నవరం రౌతులపూడి పోలీస్ స్టేషన్ల పరిధిలో రైతుల పంట పొలాలలో రైతులకు సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్స్ ఏలేశ్వరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 14 9 2026 తేదీన గ్రామ శివారు నర్సీపట్నం ఏలేశ్వరం రోడ్డు సత్తెమ్మ తల్లి గుడి వద్ద అనుమానంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకున్నారు.వా× రామలింగేశ్వరరావు



విచారించగా వారు దొంగలుగా గుర్తించారు. నిందితులు చిన్న శంకర్లపూడి గ్రామానికి చెందిన పల్లా లోవరాజు,(34,) కొవ్వూరు రూరల్ మండలం వేములూరు గ్రామానికి చెందిన మంగిన అంజిత్ కుమార్ గా గుర్తించారు. వారి వద్ద నుండి 70.5 కేజీల ట్రాన్స్ఫార్మర్స్ లో ఉండే రాగి వైరును స్వాధీనం చేసుకున్నారు నిందితులను ప్రత్తిపాడు కోర్టులో హాజరపలిచారు నిందితులకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించగా వారిని ప్రత్తిపాడు సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై రామలింగేశ్వరరావు తెలిపారు.

చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్ ఐ తెలిపారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఈ నెల 18న జగ్గంపేట లో మెగా జాబ్ మేళా..

**నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని చేసుకోవాలి..**
**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే ఉద్దేశ్యంతో ఈ నెల 18న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.

మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. అధికారులతో కలిసి ఈ జాబ్ మేళా కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బిజిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలకు తగినట్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో కాకినాడ జిల్లా జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. జగ్గంపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఈ జాబ్ మేళా అవకాశాన్ని ఆసక్తి మరియు అర్హత ఉన్న ప్రతి నిరుద్యోగి సద్విని యోగం చేసుకోవాలని కోరారు.అభ్యర్థులు ఉదయం 09:00 గంటలకు జాబ్ మేళా నిర్వహించే జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి,ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐ.టి.ఐ., ఏదైనా డిగ్రీ, బి.టెక్, మరియు ఎం.బి.ఏ., బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ జాబ్ మేళా కు సంబంధించిన మరింత సమాచారం కోసం 8247788247, 8688977277, 9490175415 నంబర్లను సంప్రదించాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్‌కొరకు https: / / naipunyam.ap.gov.in నైపుణ్యం పోర్టల్‌లో పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసు, కాకినాడ జిల్లా నైపుణ్య అధికారి ఎస్. గోపి కృష్ణ, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ మరియు ఇతర

# ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో నేడు రాజకీయ పార్టీలతో సమావేశం

## జడ్పీటీసీ ఎంపీటీసీ, ఎన్నికలు, పోలింగ్ కేంద్రాలపై అవగాహన

ఎంపిడిఓ రామరాజు వర్మ ఆధ్వర్యంలో చేపట్టినున్న అవగాహన

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 15:

ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలు, పోలింగ్ కేంద్రాలపై అవగాహన కార్యక్రమం చేపడ్డడం జరుగుతుందని ఎంపిడిఓ రామరాజు వర్మ తెలిపారు.

కావున ఏలేశ్వరం మండల పరిధిలో గల వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రతినిధులు ఈ అవగాహన కార్యక్రమానికి హాజరవ్వాలని ఎంపిడిఓ రామరాజు వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.



## శ్రీహనుమాన్ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సంగీత విభావరి






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 15:** శ్రీ హనుమాన్ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి మంగళవారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు . "అతి ధీరవే గాని... అపురూప రమణివే..." పేరుతో నిర్వహించిన సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీ, గాయకులు ఆలపించిన తెలుగు సినీ మధురమైన గీతాలలు అలరించాయి.

## ఆకట్టుకున్న పేరిణి , ఆంధ్ర నాట్య ప్రదర్శనలు

## శ్రీ చంద్ర కళా నిలయం పన్నెండు కళాప్రస్థాన వేడుకలు





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 15:** శ్రీ చంద్ర కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "పన్నెండు వసంతాల కళాప్రస్థానం" కార్యక్రమంలో బాగంగా పేరణి , ఆంధ్ర నాట్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని పేరిణి నాట్యం, ఆంధ్ర నాట్యంలోని వివిధ నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.విద్యార్థులు కుంభాహారతి, పేరిణి పాత్ర ప్రవేశం, దశరథ రామ గోవింద, బ్రహ్మ గద్య, శివ కైవరం, సంధ్యా సమయము, శబ్ద పల్లవి, సాహిత్య పల్లవి తదితర నృత్యాంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. సంప్రదాయనృత్యరీతులను,గురు–శిష్య పరంపరను ప్రతిబింబించేలావిద్యార్థులప్రదర్శనలుసాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాకంచర్లశ్రీనివాస్‌రావు హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత పేరిణి రాజ్ కుమార్, ప్రముఖ సినీ గేయ రచయిత మల్లికవల్లభ , సురభి నాటక కళాకారుడు, మేకప్ ఆర్టిస్ట్ సురభి దినకర్ పాల్గొని విద్యార్థులందరికీ బహుమతులు అందజేసి అభినందించారు. శ్రీ చంద్ర కళా నిలయం ద్వారా గత పన్నెండు సంవత్సరాలుగా పేరిణి నాట్యం, ఆంధ్ర నాట్యం వంటి సంప్రదాయ నృత్యకళలను విద్యార్థులకు అందిస్తూ కళా, సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని గురు సంతోష్ పెరుమాండ్ల, ప్రకాశ్ సమన్వయంతో నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో డా.కొండూరు హరినారాయణరెడ్డికి జీవితకాల సాఫల్య పురస్కారం

**బిదాదాపు 6 వేల వివాహాల నిర్వహణకు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 15 త్రినెట్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు డా.కొండూరు హరినారాయణరెడ్డికి సామాజిక సేవా రంగంలో విశేష కృషికి జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. ఐదు దశాబ్దాలకు పైగా సమాజ సేవలో కొనసాగుతున్న ఆయన సేవలను గుర్తించిన గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం ఈ పురస్కారాన్ని అందజేసింది. కొండూరు సుబ్బారెడ్డి కుమారుడైన డా.కొండూరు హరినారాయణరెడ్డి 1942 జూలై 1న జన్మించారు. చిన్ననాటి నుంచే సమాజ సేవపై ఆసక్తిని పెంచుకున్న ఆయన విద్యాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాలు, మత సంస్థలకు సహకారం, అణగారిన వర్గాల అభ్యున్నతి తదితర సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు.సామాజిక సేవలో భాగంగా ఆయన దాదాపు 6,000 వివాహాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వివాహాలు నిర్వహించడంలో సహకరించడంతో పాటు, అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచినట్లు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం పేర్కొంది.

విద్యను ప్రోత్సహించడంలోనూ, ఆధ్యాత్మిక సంస్థల నిర్మాణంమరియునిర్వహణకుతోడ్పాటునందించడంలోనూ హరినారాయణరెడ్డి చేసిన సేవలుప్రశంసనీయమని తెలిపింది. ప్రజా సంక్షేమం, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన దీర్ఘకాలిక సేవలను పరిగణనలోకి తీసుకుని జీవితకాల సాఫల్య పురస్కారాన్ని రికార్డుల్లో నమోదు చేసినట్లు సర్టిఫికేట్‌లో పేర్కొన్నారు.

గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు డా. జేవియర్, కార్యదర్శి క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో ఈ గుర్తింపు నమోదైంది. ఫోరం కోఆర్డినేటర్ శ్రీకాంత్, బింగి నాగేందర్ గౌడ్, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు తదితరులు ఈ సందర్భంగా హరినారాయణరెడ్డిని అభినందించారు. సామాజిక సేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆయనకు లభించిన ఈ గుర్తింపు పలువురికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

## ఆధునిక వీధినాటికలను ప్రోత్సహించాలి శ్రీజ సాదినేని







**రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 :** ఆధునిక వీధినాటికలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగస్థల, సినీ నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేని అన్నారు. అలవోకగా చెప్పే సామెతలకు దృశ్యరూపం ఇచ్చి వేదికపై ప్రదర్శించడం అంత తేలికైన విషయం కాదని చెప్పారు . ఈ సందర్భంగా శ్రీజ మీడియాతో మాట్లాడుతూ .. వంశీ ఆర్ట్ థియేటర్స్ యాభై ఐదవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన కార్యక్రమంలో ఆధునిక వీధినాటికగా శ్రీజయా ఆర్ట్స్ హైదరాబాద్ ప్రదర్శించిన తంత్రసామెతం ఆహూతులను అలరించిందన్నారు. నేటి యువత తెలుగుకు దూరమవుతున్న నేపథ్యంలో ఇలాంటి కళారూపాల ద్వారా వారికి మంచి సందేశాన్ని ఇచ్చినట్లు అవుతుందని ఆమె తెలిపారు. సామెతలు రోజూ వినేవారికి వాటి అర్థం కూడా సరిగా తెలియదని, మాటల్లో చెప్పడం కంటే నాటకం ద్వారా చూపించడంలో ఆ సామెతలకు అర్థం అర్ధవంతంగా అందరికీ చేర్చడంలో తమ టీం సక్సెస్ అయిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రీజ సాదినేని నటించి, దర్శకత్వం వహించిన ఈ నాటికలో శశిధర్ ఘణపురం, హైకోర్టు శ్రీలక్ష్మి, ఆర్. కే. యోధ, అఖిల్ శ్రీవత్స నటించి అందరిని ఆకట్టుకుంది.

## జేఎంఎఫ్ఏ--టీఆర్‌టీ ప్రత్యేక పూజలు

## భక్తి, స్నేహం, సంప్రదాయాలకు ప్రతీకగా ఉత్సవాలు: వాసన్న






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 14:** జూనియర్ మనోరంజన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (JMFA-TRు) ఆధ్వర్యంలో 30వ వార్షికోత్సవ గణేశ్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ విచ్చేసి భారీ గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా స్నేహం, ఐక్యత, సంప్రదాయాలను కొనసాగిస్తూ వస్తున్న అసోసియేషన్ సభ్యులు ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. సర్వలోకాలకు అధిపతి వినాయకుడని పేర్కొన్నారు. తొలి పూజలు అందుకునే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వాసన్న ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పాల్గొంటున్న భక్తులకు, కార్యక్రమాల నిర్వహణకు సహకరిస్తున్న సభ్యులు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
















Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136